# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

మంత్రి నారాయణను కలిసిన జనసేన నాయకులు


కడప | సంపుటి:01 | సంచిక:39 | గురువారం | డిసెంబర్ 19, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana




# అయ్యో పార్థ ఎంత పని జరిగింది...?





-మీ సార్థ్యంలో లోనే ఇలా జరగడం అంటే..
-జోగి అంటే జగనే గుర్తుకొస్తాడు గా ..
-నాడు జోగి చేసిన జగడం సామాన్యంగా లేదు గా..
-కానీ మీకెన్ని అపార్థాలు వస్తున్నాయో..
-మీ సౌమ్యత్వం మంచిదే మరక మాత్రం...!
-మీరు ముఖ్యమంత్రి కి విధేయులే ..
-ముందస్తు సమాచారం ఉందా.. లేక..
-జోగి జగడాలు తెలిసినా జాగ్రత్తలు తీసుకోలేదా..
-ఈ జగడాలు ఉహించ లేక పోయారా
-అక్కడ గౌతు లచ్చన్న కులం ముఖ్యమే....
-ఇప్పుడు జోగితో జతకట్టారని జగడాలు తప్పలేదే..
-జోరుగా జరుగుతున్న ప్రచారం ఎటు జారిపోతుందో ...?
-అసలే రాజకీయ జగడాలు జోరుగా సాగుతుంటే ...
-ఇక సొంత పార్టీ లో జగడాలకు జర ఆలోచన తప్పదుగా ..
-జారిన మాట..జరుగుతున్న జగడం...జరిగిన నష్టానికి జోగినే కారణమా...
-ఇక ఇంకేమి జరుగుతాయో మరి...?

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సగటు మనిషి జీవితానికి ఎంత ఉపయోగపడుతుందో అంతే స్థాయిలో మనిషి జీవితాన్ని చిన్నాభిన్నం చేయడానికి ఏమాత్రం తీసిపోలేదని చెప్పడంలో సందేహం అక్కర్లేదు. ఇలా ఎందుకు అనవలసి వస్తుందంటే సమాచార శాఖామంత్రి కొలుసు పార్థసారథి విషయంలో అదే జరిగింది. పాపం పార్థ సారధి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ పరిధిలో బీసీ ఆరాధ్యుడైనా గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అయితే అదే సౌమ్యుడు స్నేహశీలి మృదుస్వభావి అయిన పార్థుడికి సొంత పార్టీ నుండే పొగ బెట్టే కార్యక్రమం పూర్తిస్థాయిలో జరుగుతుంది. ఇక్కడ మంత్రి పార్థసారధి ప్రత్యేకంగా తప్పు చేయకపోయినా కూడా టీడీపీ నుండి ఘోరమైన నిందలు ఎదుర్కోవలసి వస్తుంది. ఆ కార్యక్రమంలో వైసీపీ నేత మాజీమంత్రి జోగి రమేష్ పాల్గొనడం అదికూడా ఓకే వ్యాన్ పై పక్క పక్క నిలబడటం పెద్ద తప్పిదం గా భావించిన టీడీపీ సోషియల్ మీడియా రెచ్చిపోయింది.అయితే ఇలా రెచ్చిపో వాడానికి కారణాలు లేక పోలేదు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జోగి రమేష్ తన స్థాయి మరిచి పోయి సాక్ష్యాత్ నేటి దీక్ష నాటి ప్రతిపక్ష నేత టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడు ఇంటిపై దాడికి వెళ్లి నానా యాగీ చేశారు.ఆనాడు వారి హవా కొనసాగింది.అయితే అలాంటి జగడాల వ్యక్తి ఇప్పటి మంత్రి కొలుసు పార్థసారథి వైసీపీలో ఉన్న భావ వ్యక్తీకరణ విషయంలో చాలా పెద్ద తేడా ఉన్నాయి.

మిగతా 2లో

## జల్ జీవన్ మిషన్ లో రూ. 4 వేల కోట్ల దుర్వినియోగం



2



-కోటి కుటుంబాలకు సురక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం
-ఏపీలో ఇంటింటికి కుళాయితో తాగునీటి సరఫరా, అమృతధార పేరుతో జలజీవన్ మిషన్ అమలు చేస్తాం : పవన్ కల్యాణ్

''కనీసం రోజుకి సగటు మనిషికి 55 లీటర్ల పరిశుభ్రమైన నీరు అందిచడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కోటి కుటుంబాలకు సురక్షిత మంచినీరు అందించాలనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.వైసీపీ ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులను దుర్వినియోగం చేసిందని పవన్ కల్యాణ్ అన్నారు.''

## విజయ్ మాల్యా ఆస్తులు అమ్మి 14 వేల కోట్లు బ్యాంకులకు జమ

-లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన
-నీరవ్ మోదీ నుంచి వెయ్యి కోట్లు వసూలు చేశామన్న కేంద్ర మంత్రి
-మిగతా ఎగవేతదారుల నుంచి మరో 7 వేల కోట్లు రాబట్టామని వెల్లడి



న్యూఢిల్లీ:బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్థుల నుంచి ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో వెల్లడించారు. పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు దేశంలో ఉన్న ఆస్తులను వేలం వేసి రూ.14 వేల కోట్లు బ్యాంకుల్లో జమ చేసినట్లు వివరించారు. అదేవిధంగా గుజరాత్ కు చెందిన వజ్రాల వ్యాపారి, బ్యాంకు రుణాల ఎగవేతదారు నీరవ్ మోదీ ఆస్తులు అమ్మి వెయ్యి కోట్లు వసూలు చేశామన్నారు.మిగతా ఎగవేతదారుల నుంచి ఏడు వేల కోట్లు వసూలు చేసి మొత్తంగా రూ.22,280 కోట్లు వివిధ బ్యాంకులకు జమ చేశామని చెప్పారు. ఇందుకోసం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), బ్యాంకులు సంయుక్తంగా ముంబైలోని స్పెషల్ కోర్టును ఆశ్రయించాయని తెలిపారు.

మిగతా 2లో



2

## జోగి రమేశ్ తో పరిచయం లేదు.. పేర్ని నానికి శిక్ష తప్పదు: కొనకళ్ల

-విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జోగి రమేశ్ వస్తున్నట్టు తనకు సమాచారం లేదన్న కొనకళ్ల నారాయణ
-పార్టీకి ద్రోహం చేసే పని చేయనని వ్యాఖ్య
-పేదల బియ్యాన్ని దోచుకున్న వ్యక్తి పేర్ని నాని అని విమర్శ

## జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదు: షర్మిల

2



## భవాని ధీక్షాదారులకు త్వరితగతిన అమ్మ దర్శనం

ధీక్షల విరమణకు ఏర్పాట్లు ముమ్మరం...
6 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా...
జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ,పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు

2



## చీకటి ఒప్పందంపై నోరు మెదపరేం?

అదానీ వ్యవహారంపై టీపీసీసీ 'చలో రాజ్ భవన్' నిరసన ర్యాలీ, రోడ్డుపై బైఠాయించిన సీఎం రేవంత్ రెడ్డి



2వ పేజీలో

## ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ సంఘీభావం



ఖాకీ డ్రెస్ లో ఆటోలో అసెంబ్లీకి

2వ పేజీలో

## జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదు: షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
జమిలి ఎన్నికల బిల్లులను పార్లమెంటులో ప్రవేశ పెట్టడంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు గుప్పించారు. భారత రాజ్యాంగంపై బీజేపీ దాడి కొనసాగుతూనే ఉందని మండిపడ్డారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి... బీజేపీ రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకురావాలనుకుంటున్నారని దుయ్యబట్టారు.

పార్లమెం టులో పూర్తి మెజార్టీ లేకపోయినా రాజ్యాంగ వ్యతిరేకంగా బిల్లులను ప్రవేశపెట్టడం... బీజేపీ నిరంకుశ విధానానికి నిదర్శనమని షర్మిల అన్నారు. అసెంబ్లీల గడువును లోక్ సభతో ముడిపెట్టడం సమంజసం కాదని చెప్పారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న జమిలి బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని షర్మిల అన్నారు. రాజ్యాంగ సవరణకు కావాల్సిన మూడింట రెండొంతుల మెజార్టీ బీజేపీకి లేదనే విషయం లోక్ సభలో ఓటింగ్ తో తేలిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూలిపోతే... రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎందుకు కూలిపోవాలని... ఇందులో ఏమైనా అర్థం ఉందా? అని ప్రశ్నించారు. లోక్ సభలో ఓటింగ్ వ్యవహారం బీజేపీకే బెడిసికొట్టిందని చెప్పా రు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదని స్పష్టం చేశారు.

# జల్ జీవన్ మిషన్ లో రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
వైసీపీ ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులను దుర్వినియోగం చేసిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.4000 కోట్లు ఖర్చుపెట్టామని గత ప్రభుత్వం చెబుతోందని, కానీ తాను ఏ జిల్లాకి వెళ్లినా నీళ్లు రావట్లేదనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. విజయవాడలో నిర్వహించిన జల్ జీవన్ మిషన్ వర్క్ షాప్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 95.44 లక్షల కుటుంబాలకు గాను 70.04 లక్షల గృహాలకు నీటి కుళాయిలు అందించామని, ఇంకా 25.40 లక్షల నీటి కుళాయిలు ఇవ్వాల్సి ఉందని జల్ జీవన్ మిషన్ తెలియజేసిందన్నారు. అయితే దీనిపై పల్స్ సర్వే చేయిస్తే 85.22 లక్షల కుటుంబాలకు గాను కేవలం 55.37 లక్షల గృహాలకే నీటి కుళాయిలు అందించారని తెలిసిందన్నారు.కనీసం రోజుకి సగటు మనిషికి 55 లీటర్ల పరిశుభ్రమైన నీరు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ లక్ష్యలు చేరుకునేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. దాదాపు కోటి కుటుంబాలకి నీటి అవసరాలు ఉన్నాయని, ఆ కోటి కుటుంబాలకు సురక్షిత మంచినీరు అందించాలనే ధ్యేయంగా ముందు వెళుతున్నామన్నారు. మనసు పెట్టి ఇది సాధించేలా అందరి సహకారం కావాలన్నారు. ప్రజలకు మంచి తాగు నీరు అందించడం కనీస బాధ్యత అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి త్రాగు నీరు అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కుళాయి ద్వారా నాణ్యమైన మంచి నీరు అందించాలన్నదే ఈ పథకం లక్ష్యమని వివరించారు. 2019 ఆగష్టు లో ఈ పథకం ప్రారంభమైనా బోర్ వెల్స్ ద్వారా నీటిని అందించడానికే పరిమితమయ్యిందన్నారు. జల్ జీవన్ మిషన్ అమలు పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను లెమన్ ట్రీ హోటల్ లో బుధవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి 55 లీటర్లు నీటిని ఇచ్చేలా కార్యాచరణ రూపొందించినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలను మరింత సాకారం చేసేలా అడుగులు వేస్తున్నామని చెప్పారు. నీటి సరఫరా లో వచ్చే ఇబ్బందులు గుర్తించి పరిష్కారం చూస్తున్నామని, రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ ను అమృత ధార పేరు తో అమలు చేస్తామని వివరించారు. జల్ జీవన్ మిషన్ లో లోపాలు, ఇబ్బందులు సరిచేసి త్రాగు నీటిని అందిస్తామన్నారు. నీరు దొరకని సమయాల్లోనే మనకు నీటి విలువ తెలుస్తుందని, పని చేసే సమయం లో ఆచర ణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొవాల్సి ఉంటుందన్నారు. పంచాయత్ రాజ్ శాఖ మంత్రిగా రివ్యూ చేస్తే ఇందులో అనేక లోపాలు తెలిశాయన్నారు. పథకం అమలుకు ఒక్కో రాష్ట్రం ఒక్కో విధంగా లక్ష కోట్ల నుంచి 30 వేల కోట్ల వరకు అడిగారని, 2019లో చిన్న రాష్ట్రం కేరళ రూ. 46 వేల కోట్లు అడిగితే.. గత ప్రభుత్వం మన ఏపి లో మాత్రం రూ. 26 వేల కోట్లే అడిగిందని వివరించారు.పథకం అమలుకు రాష్ట్రం తరపున వాటా కూడా గత ప్రభుత్వం ఇవ్వక పోవడం వల్ల జల జీవన్ మిషన్ అమలు కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కేంద్ర పెద్దలతో, మంత్రి సీ ఆర్ పాటిల్ తో మాట్లాడితే వారు కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం గురించి చెప్పారని, నాలుగు వేల కోట్ల నిధులను సద్వినియోగం చేయలేక పోయారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పని చేశారని, రిజర్వాయర్ ల ద్వారా నీటిని తీసుకోవాల్సి ఉండగా.. వాటి పై దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో నీటి సరఫరా పై దృష్టి పెట్టిందని, మంత్రి సి.ఆర్. పాటిల్ దగ్గర కూడా మన రాష్ట్రానికి రూ. 70 వేల కోట్లు ఇవ్వాలని కోరినట్టు వివరించారు. ఆ ప్రాజెక్టు వివరాలు మొత్తం నివేదిక రెడీ చేసి జల శక్తి మంత్రికి జనవరి, 2025 న అందచేస్తామన్నారు.పని చేయాలనే తపన ఉన్న అధికారులు రాష్ట్రం లో ఉన్నారని, ఎక్కడకి వెళ్లినా పైపులు వేశారు.. నీళ్లు రావడం లేదని ఫిర్యాదులు చేశారని, పిఠాపురం లో కూడా సన్నగా పైప్స్ ద్వారా నీళ్ళు వస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం 70.40 లక్షల గృహాలకు ఇచ్చినట్లు చెప్పారని, దీనిపై పల్స్ సర్వే చేస్తే 55.30 లక్షల మందికి మాత్రమే నీటి కుళాయిలు పెట్టినట్లు తేలిందన్నారు. ప్రతి జిల్లాలో నీటి సరఫరా కు ఉన్న ఇబ్బందులు, వనరులు తెలుసుకునేందుకు వర్క్ షాపు ఏర్పాటు చేసినట్టు వివరించారు. పైపు లైన్ల డిజైన్ లు కూడా గందరగోళం గా ఉన్నాయని, వాటిని కూడా సరిచేస్తామన్నారు. ఇంజనీరింగ్ అధికారులు కూడా పైప్స్ ద్వారా సరిగా నీటి ధార వచ్చేలా చూడాలని, ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టినా ప్రయోజనం లేకపోతే బాధ కలుగుతుందన్నారు. కొన్ని చోట్ల నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, జనవరి, 2025 కి పూర్తి అయ్యే ఈ ప్రాజెక్టు ను పొడిగించి నిధులు ఇవ్వాలని కోరానని చెప్పారు. గత ప్రభుత్వం లో కనీసం పాడైపోయిన పైపు లైన్ లను కూడా క్లీన్ చేయలేదని, అమృత ధార కింద ఈ స్కీం అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని చూస్తున్నామన్నారు. అధికారులు అందరూ మీ ప్రాంతం లో పరిస్థితులను బట్టి మంచి మార్గాలు గుర్తించాలని, మనసు పెట్టి .. లక్ష్యాలను సాధించేలా సహకరించాలని కోరారు.

## అయ్యో పార్థ ఎంత పనిజరిగింది...?

మొదటిపేజీ తరువాయి
ఈ నేపథ్యంలో తన ప్రమేయం ఉన్నా లేకున్నా అక్కడ జరుగుతున్న కార్యక్రమం ఒక పార్టీ కి సంబంధించినది కాకపోయినా ప్రజాక్షేత్రంలో ప్రజల ముందు లోన ప్రేమ అభిమానం స్నేహం ఇవేమి లేక పోయినా శత్రువు అయినా సరే పలకరింపు అనేది హుందాతనం. అయితే బహుశా అదే మంత్రి సారధి చేసి ఉండొచ్చు కానీ తనను నమ్మి సీటు ఇచ్చి ఎమ్మెల్యే చేసి మంత్రి పదవి కట్టబెట్టిన పార్టీకి అందులో అటుముఖ్య6 చంద్రబాబు నాయుడుకి ఇటు యువ మంత్రి నారాలోకేష్ లకు తలలో నాలుక లాగా ఉన్న మంత్రి పార్టీ లైన క్రాస్ చేసి మరి వైసీపీ లో ఎవరిని చూసిన వారి ముఖం లో జగన్ ప్రతిబింబం కనిపిస్తుందన్న ధోరణిలో ఉన్న టీడీపీ కి చెడు తెస్తాడాని అనుకోవడం కొంత మేర తొందరపాటు కు గురిచేస్తుందేమో అన్న చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జరుగుతుంది. చూడాలి మరి భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయన్నది.

## కలలో కూడా అంబేద్కర్ ఆలోచనలను అవమానించలేని పార్టీ నుంచి వచ్చా: అమిత్ షా

న్యూఢిల్లీ:కలలో కూడా అంబేద్కర్ ఆలోచనలను అవమానించలేని పార్టీ, సిద్ధాంతం నుంచి తాను వచ్చానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. రాజ్యసభలో తాను చేసిన పూర్తి ప్రసంగాన్ని మీడియా కూడా ప్రజలకు చూపించాలన్నారు.నిన్న రాజ్యసభలో ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ప్రతిపక్షాలు పదేపదే అంబేద్కర్... అంబేద్కర్... అంబేద్కర్ అంటున్నాయంటూ కాంగ్రెస్ సహా విపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ



సమయంలో అమిత్ షా.. అంబేద్కర్‌ను అవమానించారంటూ ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. ఈ అంశంపై ఆయన ఈరోజు స్పందించారు.కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు వ్యతిరేకమన్నారు. రాజ్యసభలో తాను నిన్న చేసిన వ్యాఖ్యలను వక్రీకరించిందన్నారు. కాంగ్రెస్ దేశంలో అవాస్తవాలను వ్యాపింప చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందని, దీనిని తాను ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీయే అంబేద్కర్ వ్యతిరేకి.. రిజర్వేషన్ వ్యతిరేకి... రాజ్యాంగ వ్యతిరేక పార్టీ అని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ఎప్పుడూ అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించలేదన్నారు. కానీ బీజేపీ మాత్రం ఆయనకు ఎప్పుడూ గౌరవాన్ని ఇచ్చిందని వ్యాఖ్యానించారు. తన ప్రసంగం రాజ్యసభ రికార్డుల్లో చాలా స్పష్టంగా ఉందని వెల్లడించారు. తాను రాజీనామా చేయాలని ఖర్గే డిమాండ్ చేస్తున్నారని, అలా చేయడానికి తాను సిద్ధమే అన్నారు. కానీ మరో పదిహేనేళ్లు వారు ప్రతిపక్షంలోనే ఉండాలని, తన రాజీనామా వల్ల వారికి వచ్చేదేమీ లేదన్నారు.

## జోగి రమేశ్ తో పరిచయం లేదు.. పేర్ని నానికి శిక్ష తప్పదు: కొనకళ్ల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఏలూరు జిల్లా నూజివీడులో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ హాజరు కావడం టీడీపీ శ్రేణుల్లో కలకలం రేపింది. ఈ కార్యక్రమంలో మంత్రి పార్థసారథి, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే గౌతు శిరీషలతో పాటు వేదికను పంచుకున్నారు. అంతేకాదు టీడీపీ నేతలతో కలిసి వాహనంపై ఊరేగారు. దీంతో, ఈ ముగ్గురు టీడీపీ నేతల పై పార్టీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన వ్యక్తితో కలిసి వేదికను పంచు కోవడం ఏమిటని ఏకిపారేస్తున్నారు. వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని హైకమాం డ్ ను డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొనకళ్ల నారాయణ స్పందిస్తూ... జోగి రమేశ్ తో కలిసి కార్యక్రమంలో పాల్గొనడంపై చంద్రబాబును కలిసి వివరిస్తానని చెప్పారు. పార్టీ శ్రేణులు అపార్థం చేసుకోవద్దని కోరారు. పార్టీకి ద్రోహం చేసే పని తాను ఎప్పుడూ చేయనని... ఇది ఉద్దేశపూర్వకంగా జరగలేదని, అనుకోకుండా జరిగిందని చెప్పారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కమిటీ ఆహ్వానం మేరకే తాను వెళ్లానని... జోగి రమేశ్ తో తనకు ఎలాంటి పరిచయాలు లేవని తెలిపారు. జోగి రమేశ్ వస్తున్నట్టు తనకు సమాచారం లేదని చెప్పారు.
విగ్రహావిష్కరణ కార్యక్ర మాన్ని వివాదం చేయకూడదనే ఉద్దేశంతోనే జోగి రమేశ్ వచ్చినప్పటికీ కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చిందని తెలిపారు. రేషన్ బియ్యం మాయం అయిన కేసులో మాజీ మంత్రి పేర్ని నాని శిక్ష అనుభవించక తప్పదని నారాయణ చెప్పారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని దోచుకు తున్న వ్యక్తి పేర్ని నాని అని విమర్శించారు. పక్కదారి పట్టిన బియ్యానికి డబ్బులు కట్టినం త మాత్రాన కేసు నుంచి బయటపడలేరని చెప్పారు.

## ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ సంఘీభావం

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంఘీభావం తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోరుతూ.. ఖాకీ చొక్కాలు ధరించి తెలంగాణ అసెంబ్లీకి వచ్చారు. ఆటోలను స్వయంగా కేటీఆర్, గంగుల కమలాకర్, బండారి లక్ష్మా రెడ్డి లు డ్రైవింగ్ చేసారు.ఆటో కార్మికులను ఆదుకోవాలంటూ ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. కాగా, ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటివరకు 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల జాబితాను ఇచ్చామని పేర్కొన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ఇస్తామన్న 12వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని.. బీఆర్ఎస్ పక్షాన వారికోసం పోరాడతామని స్పష్టం చేశారు.ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు, వారికి ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించాలని ఇప్పటికే బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ప్రభుత్వ ముందుచూపు లేని విధానాల వల్ల రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఉపాధి అవకాశాలు కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ తమ వాయిదా తీర్మానంలో పేర్కొంది.కాబట్టి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ప్రతి ఆటోడ్రైవర్‌కు ఏటా 12వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని పేర్కొంది. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించింది.

## విజయ్ మాల్యా ఆస్తులు అమ్మి 14 వేల కోట్లు బ్యాంకులకు జమ

మొదటిపేజీ తరువాయి
ఎగవేతదారులకు సంబంధించి ఈడీ అటాచ్ చేసిన ఆస్తులను స్పెషల్ కోర్టు ఆదేశాలతో బ్యాంకులు, ఈడీ అధికారులు విక్రయించారని వివరించారు.మరో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి చెందిన రూ.2,566 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని, ఈ ఆస్తులను కూడా వేలం వేసేందుకు స్పెషల్ కోర్టు అనుమతిచ్చిందని నిర్మలా సీతారామన్ చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి తీసుకున్న సుమారు 13 వేల కోట్లకు పైగా రుణాలను చోక్సీ చెల్లించలేదని తెలిపారు. దీంతో ఈడీ జప్తు చేసిన ఆస్తులను వేలం వేసి పంజాబ్ నేషనల్ బ్యాంకుతో పాటు ఇతర రుణదాతలకు చెల్లించాలని ముంబై స్పెషల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పీఎంఎల్ఏ చట్టం ఆధారంగా రుణాల ఎగవేతదారుల నుంచి సొమ్ము రాబడుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## ముంబై తీరంలో ఘోర పడవ ప్రమాదం... 66 మందిని రక్షించిన రెస్క్యూ టీం

ముంబై తీరంలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, పడవలోని మరో 66 మందిని రక్షించినట్లు పోలీసులు తెలిపారు. మరికొందరి ఆచూకీ లభ్యం కాలేదని, వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. సమాచారం రాగానే ఇండియన్ కోస్ట్ గార్డ్స్ రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది.గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా గుహలకు ప్రయాణికులతో వెళుతున్న 'నీల్ కమల్' పడవ మునిగిపోయింది. ఓ చిన్న బోటు దానిని ఢీకొట్టడంతో ప్రమాదానికి గురైంది. 11 నేవీ పడవలతో సహా తీర ప్రాంత దళాలకు చెందిన మూడు పడవలు, నాలుగు హెలికాప్టర్లు కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రమాద సమయంలో ఈ పడవలో 70 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు.

## భవాని ధీక్షాదారులకు త్వరితగతిన అమ్మ దర్శనం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
మండలం రోజుల పాటు అకుంటిత భక్తితో పూజలాచరించి అమ్మవారికి ఇరిముడి సమర్పించేందుకు తరలివచ్చే లక్షాలాధి భవానీ ధీక్షాదారులకు భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆధ్యాత్మిక వాతావరణంలో భవానీ దీక్షలు విరమణ చేసుకుని త్వరితగతిన అమ్మవారి ధర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. భవాని ధీక్షల విరమణ కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను బుధవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నగరపోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజశేఖర్ బాబులు, దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక, నగరపాలక సంస్థ, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మత్స్యశాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం మీడియా ప్రతినిధిలతో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈనెల 21 నుండి 25 వరకు భవానీ భక్తులు అమ్మవారికి ఇరిముడులు సమర్పించి దీక్షాలు విరమించనున్నారన్నారు.

రోజుకు సుమారు లక్ష మంది చొప్పున 6 లక్షల మంది భవానీలు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని అంచనా వేస్తున్నామన్నారు. లక్ష్యాలాధిగా భవానీ భక్తులు రానున్న దృష్ట్యా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. దసరా ఉత్సవాలు విజయవంతం చేసిన తరహాలో భవానీ దీక్షా విరమణల కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. క్యూ మార్గంలో వాటర్ ప్రూఫ్ షామియానాలు, క్వాయర్ మ్యాట్లు, తాగునీరు సరఫరా వంటి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా భక్తులకు నిరంతరం సూచనలు, సమాచారం అందిం చడం జరుగుతుందన్నారు. అవసరమైనన్ని తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసి నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. ఆలయం చుట్టు పక్కల మాత్రమే కాకుండా నగరానికి వచ్చే వివిధ రహదారుల వెంబడి వైద్య శిబిరాలతో పాటు విశ్రాంతి ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్నానా ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పించి ఇరుముడులు సమర్పించేందుకు ఏర్పాట్లు చేశామని భక్తుల సౌకర్యార్ధం మూడు హోమ గుండం ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులకు అవసరమైన లడ్డూ ప్రసాదాలను సిద్దంగా ఉంచాలని దేవాదాయ అధికారులను ఆదేశించామన్నారు. ఘాట్ల వద్ద స్నానం అచారించి మాల విరమణ అనంతరం ఎర్ర వస్త్రాలు నీటిలో వదిలే ప్రాంతంలో పారిశుద్దం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నగర పోలీస్ కమీషనర్ రాజ శేఖర్ బాబు మాట్లాడుతూ భవానీ ధీక్షా విరమణ భక్తుల కొరకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. క్యూ లైన్ల ఏర్పాట్లు వెయింటిగ్ హాళ్ళు, పార్కింగ్ స్థాలాలు, లడ్డూప్రసాదం, అన్నప్రసాదాల పంపిణీ వంటి వివరాలు యాప్ ద్వారా భక్తులకు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని ముఖ్య ప్రాంతాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన్నట్లు వివరించారు. నగర పాలక సంస్థ కమీషనర్ హెచ్. యం. ధ్యాన చంద్ర మట్లాడుతూ పారిశుద్ధ్యానికి సంబంధించి ప్రత్యేక టీమ్‌లను సిద్ధం చేసి.. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యానికి చర్యలు తీసుకునేలా ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నాట్లు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ, స్వచ్ఛంద సంస్థలు, వాలంటీర్ల సేవాలను వినియోగించుకుని కార్యక్రమ విజయవంతానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ ఈవో కేఎస్ రామరావు మట్లాడుతూ దసరా ఉత్సవాల తరహాలోనే భవానీ దీక్షా విరమణలను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మూడు హోమ గుండాలు ఏర్పాటు చేయనున్నామని.. అదే విధంగా సీతమ్మవారి పాదాలు, పున్నమి ఘాట్, భవానీ ఘాట్ వద్ద మొత్తం 800 వరకు షవర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడిరచారు. గత అనభవాలను దృష్టిలో ఉంచుకొని లడ్డూ ప్రసాదానికి కొరత లేకుండా ఈసారి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో రామరావు వెల్లడిరచారు. ఆధ్యాత్మిక వాతావరణంలో దీక్షా విరమణలు జరిగేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని కార్యమక్రమం విజయవంతానికి కృషి చేస్తున్నామన్నారు.సమావేశంలో విజయవాడ ఆర్‌డివో చైతన్య, ఆలయ ఈఈలు కోటేశ్వరరావు, రెవెన్యూ, పోలీస్, వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక, నగరపాలక సంస్థ, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మత్స్యశాఖ వియంసి అధికారులు పాల్గొన్నారు.

# చీకటి ఒప్పందంపై నోరు మెదపరేం?

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
దేశాన్ని పట్టి కుదిపేస్తోన్న మణిపూర్ హింసాత్మక పరిస్థితులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదాని వివాదాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమర శంఖాన్ని పూరించింది. హైదరాబాద్‌లో భారీ నిరసన ప్రదర్శన చేపట్టింది. ఛలో రాజ్ భవన్ పేరుతో టీపీసీసీ చేపట్టిన ఈ ర్యాలీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ర్యాలీకి నేతృత్వాన్ని వహించారు.నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్ మీదుగా రాజ్ భవన్ వరకు చేపట్టిన నిరసన ప్రదర్శన ఇది. రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇందులో పా ల్గొన్నారు.

ఈ ర్యాలీని పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు.దీనితో రేవంత్ రెడ్డి రోడ్డుపైనే బైఠాయించారు. తన నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. 75 సంవత్సరాల కాలంలో దేశ ప్రతిష్ఠను కాంగ్రెస్ పార్టీ ఇనుమడింపజేసిందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడి ప్రపంచం ముందు దేశ పరువు తీశారని ఆరోపించారు. అమెరికాకు సంబం ధిం చిన సంస్థలకు అదానీ లంచాలు ఇచ్చారం టూ ఆ దేశ విచారణ సంస్థలు సైతం నివేదికలు ఇచ్చాయని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

అయినప్పటికీ- పార్లమెంట్‌లో కనీసం చర్చకు కూడా అవకాశం ఇవ్వట్లేదంటూ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమె త్తారు. దేశ పరువు ప్రతిష్టను మంటగలిపిన అదానీపై విచారణ చేపట్టాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో డిమాండ్ చేశారని అన్నారు. అయినప్పటికీ ప్రధాని మోదీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోన్నారని మండిప డ్డారు. అదాని అంశంపై మాట్లాడటానికి అధికార పక్షం ఎందుకు ముందుకు రావట్లేదని నిలదీశారు. అందుకే నేడు దేశ వ్యాప్తంగా రాజ్ భవన్ ముట్టడికి కాంగ్రెస్ పిలుపునిచ్చిందని రేవంత్ రెడ్డి వివరించారు.ప్రభుత్వమే ధర్నాకు కూర్చో వడం కొందరికి నచ్చకపోవచ్చని, కొందరికి కడుపులో నొప్పి ఉండొచ్చని చురకలు అంటించారు రేవంత్ రెడ్డి. అదానీ అంశంపై కేసీఆర్, బీఆర్ఎస్.. తమ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ వైఖరి ఏమిటో చెప్ప కుండా కాంగ్రెస్‌ను అవహే ళన చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీజేపీతో బీఆరెస్ చీకటి ఒప్పందంలో భాగం గానే ఆదానీపై వారు నోరు మెదపట్లేదని రేవంత్ తేల్చి చెప్పారు. అరెస్టుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి బీఆర్ఎస్ లొంగిపోయిందని ఆరోపించారు. అందుకే- ఆదానీపై గురించి మాట్లాడటానికి బీఆర్ఎస్ నేతలు ముందుకు రావట్లేదని అన్నారు. పార్లమెంట్‌లోనూ బీఆర్ఎస్ తమ పార్టీ విధానం ఏమిటో చెప్పాలని, వాళ్లు ప్రజల వైపు ఉంటారా? లేక అదానీ వైపా? అనేది చెప్పాలని రేవంత్ రెడ్డి అన్నారు.

ఆదానీపై మాట్లాడితే తమను ఎక్కడ జైలులో పెడతారోననే భయం బీఆర్ఎస్ నేతల్లో ఉందని రేవంత్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు తమను విమర్శిం చడం కాదని, ఆదానీపై, జేపీసీపై వైఖరేంటో చెప్పాల ని, ఎంపీలతో లేఖ రాయించాలని చెప్పారు. మోదీ, కేసీఆర్ వేర్వేరు కాదని, నాణే ని కి బొమ్మ, బొరుసు లాంటి వారని రేవంత్ రెడ్డి ఆరోపిం చారు. జేపీసీపై డిమాండ్ చేస్తే శాసన సభలో తీర్మానం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# జీలుగుమిల్లి డిప్యూటీ తహశీల్దార్ సందీప్ గౌడ్, వీఆర్వో బుల్లబ్బాయిని ఉద్యోగం నుండి తొలగించి అరెస్టు చెయ్యాలి

## - రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం నేర్పు గూడెం గ్రామంలో ఆదివాసి భూములకు సంబంధించిన వన్ బి లను నిలుపుదల చేసిన డిప్యూటీ తహశీల్దార్ సందీప్ గౌడును మరియు తప్పుడు మ్యుటేషన్ చేసిన వీఆర్వో బుల్లబ్బాయిని ఉద్యోగం నుండి తొలగించి అరెస్టు చేయాలని కోరుతూ ఈరోజు ఐటిడిఏ, కె.ఆర్. పురం నందు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తదనంతరం వినతి పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు ఏపీఓ కి అందజేశారు. వారు మాట్లాడుతూ అన్ని హక్కులు కలిగిన ఆదివాసి భూములకు అధికారులు కాసులకు కక్కుర్తి పడి నకిలీ పాసు బుక్ లు గిరిజనేతరులకు తయారు చేస్తూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి తప్పుడు సర్టిఫికెట్లను చేస్తున్నటువంటి డిప్యూటీ తహసిల్దార్, విఆర్ఓ ను ఉద్యోగం నుండి తొలగించి అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జీలుగుమిల్లి మండల ప్రధాన కార్యదర్శి పొట్ట కామరాజు కార్యవర్గ సభ్యులు పండు నాగేంద్ర బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు రవ్వ బసవరాజు ఆదివాసి మహిళలు మరియు అధిక సంఖ్యలో ఆదివాసులు పాల్గొన్నారు.

# మండల స్థాయి అధికారులకు దిశ నిర్దేశం కార్యక్రమం

## జిల్లా ట్రైనింగ్ మేనేజర్ జి ప్రసంగి రాజు

ప్రజా భూమి, కామవరపుకోట



గ్రామీణ ప్రాంతాలలో దిశా నిర్దేశం చేయాలంటే మండల స్థాయి అధికారులు తగు శిక్షణ పొంది ఉండాలని జిల్లా శిక్షణ మేనేజర్ జి ప్రసంగరాజు అన్నారు. ప్రిన్సిపాల్, డి.పి.ఆర్.సి ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వారి ఉత్తర్వులను అనుసరించి మండల ప్రజా పరిషత్, కామవరపుకోట నందు రెండవ రోజు "సుస్థిర అభివృద్ధి లక్ష్యములు పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. సదరు శిక్షణా కార్యక్రమ పర్యవేక్షణ నిమిత్తం జిల్లా స్థాయి నుండి జి. ప్రసంగిరాజు జిల్లా ట్రైనింగ్ మేనేజర్, సామర్లకోట మరియు యం. చక్రపాణి రావు ఫ్యాకల్టీ, సామర్లకోట వారు "సుస్థిర అభివృద్ధి లక్ష్యములు" సాధించుటకు సచివాలయ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. సదరు కార్యక్రమంలో యం.పి.డి.ఓ యం. సరళకుమారి, పరిపాలనాధికారి యస్. సత్యవేణి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,మండల విద్య శాఖాధికారి డి. సుబ్బారావు, ఐ.సి.డి.యస్ సూపర్వైజర్లు మరియు మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో విస్తృతమైన దాడులు

## కేసులు నమోదు:ఎక్సైజ్ సీఐ పి అశోక్

ప్రజా భూమి, చింతలపూడి





గ్రామాలలోనాటు సారాను అరికట్టడం కోసం విస్తృతమైన దాడులు నిర్వహి స్తున్నట్లు ఎక్సైజ్ పి అశోక్ చెప్పారు.

ప్రోహిబిషన్ & ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ,ఏలూరు, శ్రీలత మేడమ్ మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జిల్లా వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రోహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల టి.నరసాపురం మండలం బండివారిగూడెం గ్రామంలో నాటు సారాయి స్థావరాల పై దాడులు నిర్వహించగా బండివారిగూడెం గ్రామమునకు చెందిన పోకాల రామలక్ష్మి అను మహిళ వద్ద నుండి (2) లీటర్ల నాటు సారయిను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఆ మహిళను అదుపులో తీసుకొని స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి నందు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.చింతలపూడి మండలం పాతంగలగూడెం గ్రామము లో నాటు సారాయి తయారీకి పనికి వచ్చే ప్లాస్టిక్ డ్రమ్ములలో నిల్వ ఉంచిన సుమారు (500) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను పూర్తిగా ధ్వంసం చేసి, సంబధిత వ్యక్తి గురించి స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి అధికారులచే గ్రామం లో విచారణ చేయబడుచున్ననది!ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహారావు ,అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

# జమాల్ ఖాన్ ను సన్మానించిన భవానీ మాలధారణ భక్తులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



అపూర్వ ఆధరణ, కులమతాలకు బిన్నంగా వి.ఆర్.పురం మండలంలోని వడ్డిగూడెం గ్రామంలో భవాని మాలధార భక్తులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జె.కె.సి.టి. ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ను బుధవారం ముఖ్యఅతిథిగా ఆహ్వానించి పూల మాలలువేసి ఘనంగా సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఇదే సందర్భంగా నూతన వధూవరులైన బొడ్డు రవికుమార్, పూజిత నవదంపతులను ఆశీర్వదించి 5వేల రూపాయలను కానుకగా అందజేశారు. వికలాంగుల సంఘం అధ్యక్షులు పెట్ట హరిబాబు శాలువా కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఒడ్డుగూడెం గ్రామ పెద్దలు ముత్యాల రామారావు, మాట్లాడుతూ భవాని భక్తుల ఆహ్వానం మేరకు జమాల్ ఖాన్, తమ గ్రామానికి వచ్చి భక్తులను కలిసి సన్మానం అనే చిరు కానుకను స్వీకరించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జమాల్ ఖాన్ మాట్లాడుతూ కుల మతాలకు భిన్నంగా అందరి దైవం ఒకటేనని అందరూ కలిసి మెలిసి సోదర భావంతో మెలగాలని, కులమతాలు వేరైనా, అందరిలో ఆదైవం దాగి ఉందన్నారు. సామరస్యంతో మనుషులు కలిసినప్పుడే, సుఖసంతోషాలు వెల్లువిరుస్తాయన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు విడనాడి మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండాలన్నారు. మాలాధారణ సమయంలో ఎంత నిష్టతోఉన్నారో, అదేమాల తీసిన తర్వాత కూడాఅదే,మంచి భావం,మంచి క్రమశిక్షణతో ఉండాలని ఈ సందర్భంగా భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సర్పరాజ్, అలీ, ముత్యాల శంకర్, మల్లికార్జునరావు, సవలం రాజు, ముత్యాల శ్రీరామ్, భవాని భక్తుల గురుస్వామి ముత్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థ పరిధిలో సమగ్ర అభివృద్ధికి డిపిఆర్ సిద్ధం చేయ్యాలి

**ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది**

**ఫిబ్రవరి 2025 నాటికి పనులను ప్రారంభించి, రానున్న రెండేళ్ళ లో పూర్తి చేస్తాం**

**-చెత్త నుంచి సంపద సృష్టి, డంపింగ్ యార్డ్ లేని నగరాల అభివృద్ధి కోసం అడుగులు**

**రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆదాయం లేకుండా నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు స్వీయ ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాదన్నది వాస్తవం అని ఆమేరకు వాస్తవికత ను అనుసరించి చర్యలు తీసుకోవాలని ఎవ్వరినీ ఇబ్బందులకు గురి చేయవద్దని రాష్ట్ర పురపాలక అండ్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆర్ ఎమ్ సి కి చెందిన కార్యాచరణ ప్రణాళిక, 2027 గోదావరీ పుష్కరాలు నేపథ్యంలో రూపొందించిన ముందస్తు ప్రతిపాదనలు పై కలెక్టరు పి. ప్రశాంతి, రుడా ఛైర్మన్, స్థానిక శాసనసభ్యులు, మునిసిపల్ కమిషనర్ లతో సమక్షంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిపాదించిన పనులు, ఇంకా చేపట్టవలసిన పనులు, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ, పన్నుల వసూళ్ల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. వాటినీ ఆర్థికంగా బలోపేతం చేయడానికి గతంలో పన్నులు వెయ్యని ఆస్తులకు పన్నులు వెయ్యడం, అదనపు నిర్మాణాలు చేపట్టిన వాటికీ పన్నులు విధించడం ద్వారా అన్నారు. గతంలో పన్నులు వెయ్యనవి, పన్నులు వసూలు కానీ వాటిపై దృష్టి పెట్టాలని, గతంలో టిడిపి హయంలో వాటిపై దృష్టి పెట్టడం వల్ల పన్నులు పెంచడం జరగలేదని మంత్రి పేర్కొన్నారు. నగరపాలక సంస్థకు ఆదాయం సమకూర్చే వాటిపై నివేదిక అంద చెయ్యడం జరిగింది.

మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ వివరిస్తూ, మునిసిపల్ షాప్స్ లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు కొందరు సబ్ లేజ్ కి ఇవ్వడం జరిగిందని, వాటికీ సంబంధించి ఆక్షన్ వేయనున్నట్లు తెలిపారు. మురుగు డిసిల్టేషన్ పనులు యాంత్రీకరణ, మన్యువల్ గా సమాంతరంగా నిర్వహిస్తూ తెలిపారు. సఫాయి కర్మచారి పథకం కింద వాహనాలు సమకూర్చాలని, అందుకు సంబంధించిన లబ్దిదారులను గుర్తిస్తామన్నారు. అదే సమయంలో రానున్న 2027 గోదావరీ పుష్కరాలు నేపథ్యంలో రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ పరిధిలో ప్రతిపాదించిన పనులు పై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు.

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా గతంలో ప్రతిపాదించిన పనులను ఫిబ్రవరి నెలలో పునర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 70 శాతం ఏడీబి ఋణం, మిగిలిన 30 శాతం ప్రభుత్వ గ్రాంటు విడుదల చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 70 శాతం నిధుల కేటాయింపు కోసం ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఏ డీ బి బ్యాంకు ముందుగా నిధుల విడుదల చెయ్యాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రానున్న 18 నెలల్లో ఆయా పనులు పూర్తి చెయ్యడం జరుగుతుందన్నారు.పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి కొరకు అమృత్ 2.0 పథకం కింద రూ.8400 కోట్ల కేంద్రం గ్రాంటూ ఉండగా, ఇందులో కేంద్రం 36.70 శాతం గ్రాంటు ఇస్తున్నట్లు, మిగిలిన మొత్తాన్ని స్థానిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం, 15 వ ఫైనాన్స్ నిధులను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారి పనులను చేపట్టడం ద్వారా 80 శాతం పైగా పనులను రానున్న రెండో ఏళ్ళల్లో పూర్తి చేసి, గోదావరీ పుష్కరాలు నాటికి నగరాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారం పన్నులు వెయ్యడం జరిగిందని, నిధులను ఆర్థిక క్రమ శిక్షణ లేకుండా ఖర్చు చేశారన్నారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను, పరిపాలన ను గాడిలోకి తీసుకుని రావడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి 130 లీటర్లు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా బలోపేతం చేయడానికిఅదనపు పన్నులు వెయ్యడం జరగదని, అసెస్మెంట్ చెయడం, నగరపాలక సంస్థ పరిధిలో రు.79 కోట్ల బకాయిలు వసూళ్ళకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

2027 గోదావరీ పుష్కరాలు నేపథ్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారని, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో రు.1587.80 కోట్లతో, కొవ్వూరు డివిజన్ పరిధిలో రూ.280.90 కోట్ల తో ప్రతిపాదనలను సిద్ధం చేశారని, ముఖ్యమంత్రి సమక్షంలో చర్చించనున్నట్లు తెలియ చేశారు. మరో 15 రోజుల్లో జిల్లాకి చెందిన అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. చెత్త నుండి సంపద విద్యుత్ ఉత్పాదక దిశగా రాజమహేంద్రవరం, కాకినాడ మధ్య ఒక ప్రాజెక్ట్ ప్రతిపాదించనున్నట్లు తెలిపారు. అదే విధంగా కడప, అనంతపురం మధ్య ఒక్క ప్రాజెక్టును ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామన్నారు. నెల్లూరు.. గూడూరు మధ్య ఏర్పాటు చేసే వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ కు 15 రోజుల్లో టెండర్లు కూడా పిలుస్తున్నట్లు మంత్రి చెప్పారు.

జిల్లా కలెక్టర్, ఆర్ఎంసి ప్రత్యేక అధికారి పి ప్రశాంతి గోదావరీ పుష్కరాలు, నగరంలో రహదారుల అభివృద్ధి, మురుగు నీరు, వ్యర్థాల నుంచి ఆదాయ వనరులు అంశాలపై వివరించగా,నగరపాలక సంస్థ కమిషనర్ కేతన గార్గ్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతిపాదించిన పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఆర్ఎంసి ప్రత్యేక అధికారి పి ప్రశాంతి, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకటరమణచౌదరి, ఆర్ ఎమ్ సి అధికారులు, రుడా, ఇతర సమన్వయ అధికారులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణపై విస్తృత ప్రచారం

ప్రజాభూమి,రామచంద్రపురం.

జిల్లా ఎయిడ్స్ నియంత్రణ , నివారణ సంస్థ హెచ్ఐవి పై కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారంతోపాటు ఏసుకో ఉచిత మందులు అందజేయడం ఉన్నట్లు టీవీ ఆఫీసర్ డాక్టర్ భరత లక్ష్మి,ఆస్పత్రి సూపర్డెంట్ ప్రవీణ, తెలిపారు.ఇందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం రామచంద్రపురం రావులపాలెంలో హెచ్ఐవి కి సంబంధించి ఐఇసి స్టాల్ ఏర్పాటు చేసారు. దీనిలో భాగంగా రామచంద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ లో సోమవారం నుంచి శనివారం వరకు హెచ్ఐవి ఎయిడ్స్ సంబంధించిన సమాచారాన్ని ఐఇసి స్టాల్ ద్వారా కరపత్రాలను అందించడం జరుగుతుందిని హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన అనేది అందరూ అవగాహన కలిగి హెచ్ఐవి బారిన పడకుండా ఉండాలన్నారు , ఎవరైనా హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆలోచన కలిగి ఉంటే వారికి ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచిత హెచ్ఐవి పరీక్షలు ఒకవేళ హెచ్ఐవి ఉన్నట్లయితే వారికి ఉచిత మందులు జీవితకాలం అందించే విధంగా ఏరియా హాస్పిటల్ అమలాపురం,ఏరియా హాస్పిటల్ రామచంద్రపురంలో పూర్తి ఉచిత మందులు జీవితకాలం అందించబడుతుందని తెలిపారు .ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పై అవగాహన కలిగి హెచ్ఐవి బారిన పడకుండా ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




కోనసీమ జిల్లా డిస్టిక్ లెప్రసి ఎయిడ్స్ మరియు టి బి ఆఫీసర్ డాక్టర్ భరత లక్ష్మి , రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ లు తెలియజేశారు అదేవిధంగా సుఖ వ్యాధులకు సంబంధించి పూర్తి చికిత్స కూడా ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ఉందని ఆమె ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈకార్యక్రమంలోదీనిలోభాగంగ సోమవారంరామచంద్రాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నందు హెచ్ ఐ వి/ ఎయిడ్స్ అవేర్నసుకు సంబంధించి ఐఇసి స్టాల్ ఆర్టీసీ డిపో మేనేజర్ భాస్కరరావు, హాస్పిటల్ ఐ సి టి సి కౌన్సిలర్స్, ఎస్.టి.డి కౌన్సిలర్ నాగు , లింక్ వర్కర్స్ స్టాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల తక్షణమే పరిష్కరించాలి

## వైద్యరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి జిజిహెచ్ లో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో బుధవారం ఉదయం ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె.వి రామయ్య అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల కరపత్రవిస్కరణ జరిగింది. ఈ కరపత్ర ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి. స్వామిబాబు, కాకినాడ బ్రాంచ్ అధ్యక్షులు కే. మోహన్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలో విజయవాడలో ఈనెల 19వ తేదీన జరగనున్నాయని, ఈ మహాసభకు కాకినాడ జిల్లాలో ఉన్న మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ కార్మికులు తరలి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికులు కార్మికులకు, సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలని, సెలవులు మంజూరు చేయాలని, కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని, ప్రోవిడెంట్ ఫండ్, కార్మిక బీమా, వారాంతపు విశ్రాంతి సెలవులు, పండగ సెలవులు అమలు చేయాలని దశలవారి పోరాటాలు నిర్వహించిన ఏకైక సంఘం ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అని ఆయన అన్నారు. పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా ప్రభుత్వాసుపత్రిలో, బోధన ఆసుపత్రిలో, వైద్య విధాన జిల్లా పరిషత్ ఆసుపత్రిలో పిహెచ్సి, అన్ని ఆసుపత్రులలో కనీస వేతనాలు ఒకే విధంగా ఉండాలని, సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని, కనీస వేతన 26000 రూపాయలు అమలు చేయాలని, పి.ఎఫ్ ఈఎస్ఐ కాంట్రాక్టు వద్ద రికవరీ చేసి కార్మికులు చెల్లించే బాధ్యత ప్రభుత్వం వహించాలని, పిఎఫ్ పాత బకాయిల పూర్తిగా చెల్లించాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి. స్వామి బాబు, కే .మోహన్ రావు లు మాట్లాడుతూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున మద్దతు ఉంటుందని, సెక్యూరిటీ గార్డ్ లకుఏ సమస్యలు వచ్చినా వెంటనే సామరస్యంగా పరిష్కరించుకుంటామని, ఏఐటీయూసీ సబంధ సంఘంలో ఒక భాగమని వారన్నారు. కనీస వేతనం అమలు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ కార్డులు మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు ఉద్యమ పోరాట స్ఫూర్తికి ఈ రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి వీ. ప్రసన్నకుమార్, ఎన్. అనిల్, డి. మధు, జాన్ బాబు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# కేన్సర్ వ్యాధితో ఒకరు మృతి

ప్రజాభూమి, వి.ఆర్.పురం

గత ఆరు నెలలుగా కేన్సర్ వ్యాధి తో బాధపడుతూ ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లో వెళితే రాజుపేట గ్రామానికి చెందిన ముత్యాల రాంబాబు (40) బుధవారం మృతి చెందాడు. మృతుడు కి తల్లి శ్యామల భార్య, ముగ్గురు అక్కలు ఒక తమ్ముడు ఉన్నారు. ఈ ఇంట్లో ఆయన తమ్ముడు అంద వికలాంగుడు తమ్ముడు భార్య కూడా



వికలాంగు రాలు కుటుంబం నిరుపేద కుటుంభం వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబీకులు కోరుతున్నారు. కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న రాంబాబు కుటుంభం వ్యాధి తగ్గడానికి అనేక ఆర్థిక ఇబ్బందులు పడ్డారు, ఆర్థికంగా చితికి పోయారని పలువురు తెలిపారు.

## ఐలాజ్ 2 వ జాతీయ మహాసభలు విజయవంతం చేయండి




ప్రజా భూమి ప్రత్తిపాడు

ఈనెల 21-22 తేదీలలో ఒడిస్సా రాష్ట్రం కటక్ లో జరగబోతున్న ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్(ఐలాజ్) రెండవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఐలాజ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ హాల్ లో ఈరోజు కరపత్ర ఆవిష్కరణ జరిగింది. రెండు రోజులపాటు కళా వికాసకేంద్రం ,కటక్ లో జరగబోయే ఈ రెండవ జాతీయ మహాసభలకు ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఏ.కే.పట్నాయక్ , మద్రాస్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కె. చంద్రు హాజరై న్యాయ వ్యవస్థ స్వతంత్రత అనే అంశంపై ప్రసంగిస్తారని ఐలాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగత శివ ,రాష్ట్ర కోశాధికారి అవసరాల దేవి తెలిపారు. న్యాయవాదుల కోసం,ప్రజల కోసం, రాజ్యాంగం కోసం అనే మూడు ప్రధాన నినాదాలతో ఈ రెండవ జాతీయ మహాసభలు జరగనున్నాయని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరవుతారని ,న్యాయవాదుల సమస్యల మరియు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తదితర విషయాలపై ఈ మహాసభల్లో చర్చిస్తారని వారు తెలిపారు. ఈ రెండవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బు గత శివ ,కోశాధికారి అవసరాలదేవి,ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు, ఉపాధ్యక్షులు రమణం వీర వెంకటరావు ,కార్యదర్శి బొంగులూరి మధుబాబు, మాజీ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య ,సీనియర్ న్యాయవాది బండారు నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ పలివెల నాగేంద్ర రాజు, న్యాయవాదులు సోము గౌరీ శంకర్ ,బోడపాటి అశోక్ కుమార్ , రెడ్నంవెంకటరెడ్డి ,న్యాయవాద గుమస్తా అధ్యక్షులు యడ్ల వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా రాజీనామా చేయాలి

**దళిత జాతికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేవుడే సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మనువాద మతోన్మాద కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిని పార్లమెంటులో ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటం దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్య అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అన్నారు ఈ మతోన్మాద చర్యను తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజలు, ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలన్నారు. ఎన్నిసార్లు అంబేద్కర్ అని పదే పదే అతడిని స్మరించుకుంటారు దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు 7 జన్మలకు స్వర్గం దక్కుతుంది కదా అనటమే కాకుండా మాటి మాటికీ అంబేద్కర్ పేరు ఎత్తడం వీళ్లకు పెద్ద ఫ్యాషన్ అయిపోయిందని ఏగతాళిగా మాట్లాడటం తగదన్నారు. ఈ దాడులను వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవలిసిన అవసరం ఉందన్నారు.దళిత పీడిత వర్గాలకు అంబేద్కర్ నిజంగా దేవుడని మధు అన్నారు వెంటన్ అమిత షా రాజీనామా చేయాలని మధు డిమాండ్ చేశారు.

## ఏలేశ్వరం నగర పంచాయతీ వార్డ్ స్థాయి లో బూత్ అధ్యక్షులను నియమించిన బి జె పి నాయకత్వం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం నగర పంచాయితీలో బుధవారం 22 వార్డ్లకు గాను బూత్ అధ్యక్షులను నియమించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమం ప్రత్తిపాడు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు పైల సుభాష్ చంద్రబోస్ సారధ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో 21వ బూత్ అధ్యక్షులుగా గంట శివ – అప్పనపాలెం , 22వ బూత్ అధ్యక్షులుగా క్రోతు నీల కంటేస్వరరావు14వ బూత్ అధ్యక్షులుగా క్రోతు జానకి రామయ్య 19వ బూత్ అధ్యక్షులుగా గెద్ద రామకృష్ణ ఈ రోజు నియమించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో రిటనింగ్ ఆఫీసర్ (ఆర్ ఓ)గా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడివెంకట్రావు బూత్ అధ్యక్షులుకు ఆర్డర్ జారీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో చింతల పాండవులు, పైల ప్రసాద్, క్రోతు నీల కంటేశ్వరరావు , నంద పార్థ సారథికార్యక్రమంలో పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారం ద్వారా బాలలకు రక్తహీనతను అరికట్టవచ్చు.. డాక్టర్ శ్రీరామ్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల ఆవరణలో ఛైర్మన్ బండారు నాగబాబు ఆద్వర్యం లో విద్యార్దులకు రక్త పరీక్షలు, కంటి చూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు డాక్టర్ శ్రీరామ్ పాల్గొని విద్యార్దులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వల్ల రక్త హీనతను తగ్గించవచ్చని తెలిపారు. జగ్గంపేట శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దయన మాట్లాడుతూ విద్యార్దులకు ఆకుకూరలు తినిపించడం వల్ల దృష్టి లోపాలను తొలగించవచ్చని అన్నారు.400 మంది విద్యార్దులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్లు మట్టే శ్రీనివాసరావు,శ్రీమతి బండారు శ్వేత, రాజపూడి పి హెచ్ సి హెల్త్ ఎడ్యుకేటర్ ఉమామహేశ్వరరావు, డి శ్రీనివాస్, కమల కుమారి,కాలేజ్ ప్రిన్సిపాల్ కె. అభి,స్కూలు హెచ్.ఎమ్ సోఫియా,కొల్లా శ్రీనివాస్,పులిగ పవన్,వైద్య సిబ్బంది,విద్యార్దులు,ఉపాధ్యాయిని,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా మంత్రి నారాయణను కలిసిన జనసేన నాయకులు

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కాకినాడ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగురు నారాయణని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప నివాసం వద్ద మర్యాదక పూర్వకంగా కలిసిన జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్

## భారత్ గౌరవ్ అవార్డు అందుకున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ





కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. చిన్న వయసు ఎంపీగా, కాకినాడ జిల్లా అభివృద్ధిపై తనదైన మార్క్ చూపిస్తున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఇటీవల న్యూయార్క్ లో జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పాల్గొన్న తొలి ఎంపీగా చరిత్ర సృష్టించగా తాజాగా ప్రతిష్టాత్మక భారత్ గౌరవ్ అవార్డును అందుకున్నారు. పిన్న వయసులోనే వ్యాపారవేత్తగా రాణించి ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సేవల ను గుర్తించిన భారత్ గౌరవ్ అవార్డు ఫౌండేషన్ నిర్వాహకులు భారత్ గౌరవ్ అవార్డును అందజేశారు. బుధవారం న్యూఢిల్లీలో ఒక ప్రైవేట్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేతుల మీదుగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఈ అవార్డును అందుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో 5 మంది ఎంపీలకు ఈ అవార్డును ప్రధానం చేయగా అందులో కాకినాడ ఎంపీ కి స్థానం దక్కడం గమనార్హం. ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత్ గౌరవ్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. వ్యాపారవేత్తగా రాణిస్తున్న తనను గుర్తించి రాజకీయంగా ప్ర జ ల కు సేవ చేసే అవకాశం కల్పించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. భారత్ గౌరవ్ అవార్డు అందుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కూటమి నాయకులు,కార్యకర్తలు ఘనంగా అభినందించారు.

## ఐక్య పోరాటంతోనే జీడిపిక్కల పరిశ్రమను కాపాడుకోవాలి

**ఎ.పి.బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్**

**జిల్లా గౌరవ అధ్యక్షుడు కరణం విశ్వనాథం**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల పరిశ్రమ కార్మికులు ఐక్య పోరాటంతోనే పరిశ్రమను కాపాడు కోగలరని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా గౌరవఅధ్యక్షులు కరణం విశ్వనాథం అన్నారు. బుధవారం కార్మికులు చేస్తున్న పోరాటం 33వ రోజు చేరుకున్న సందర్భంగా ఈ శిబిరానికి విచ్చేసి వారు మద్దతు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యం ,ప్రభుత్వం కలసి ఈరోజు కార్మికులను నడిరోడ్డు మీద పడవేయడం సరికాదని వారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అనుమతులు లేకుండా మూసివేసిన పరిశ్రమను తెరిపించి 409 మంది ఉపాధి కాపాడాలని వారి డిమాండ్ చేశారు .ప్రభుత్వాలు యాజమాన్యం దిగి రాకపోతే కార్మికులు ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .భవన నిర్మాణ కార్మికులు ఈ పోరాటానికి మద్దతు తెలియజేయడం జరుగుతుందని వారు అన్నారు. యాజ మాన్యాలు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ఉపయోగించుకుని అర్థాంతరంగా పరిశ్రమను మూసివేసి వెళ్లిపోతే కార్మికుల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే పరిశ్రమను కాపాడి కార్మికుల ఉపాధి కాపాడాలని ఆ విధంగా ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు .లేనిపక్షంలో కార్మికులు ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తే భవన కార్మికులు ఈ పోరాటం ఉధృతం మద్దతుగా తీసుకోస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు,ఎ.వీరబాబు, కె.చక్రధర్, గోవిందు,ధర్మజీ,కాంతరావు,వీరబాబు, ఎస్.జయలక్ష్మి, పాపారత్నం,అన్నపూర్ణ,వై.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## దేవి ఫిషరీస్ కంపెనీలో పని చేస్తున్న మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించిన సీఐ వైర్ కే శ్రీనివాస్

ప్రజా భూమి జగ్గంపేట



ఈరోజు జగ్గంపేట మండలం జగ్గంపేట లో ఉన్న దేవి ఫిషరీస్ యూనిట్ లో పనిసేసే తెలుగు మహిళ లు మరియు ఒరియా భాష యువతి లకు వివిధ రకాల సైబర్ క్రైమ్ నేరాలు, మోసాల గురించి మరియు మహిళా రక్షక్ అవేర్నెస్ గురించి, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మత్తు పదార్థాలు, పానీయాల కు బానిస కాకుండా యువతను కాపాడాలి అని వివరించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో సీఐ వైర్ కే జగ్గంపేట ఎస్సై శ్రీ రఘునందన్ రావు , గండేపల్లి ఎస్సై శివ నాగబాబు , దేవి ఫిషరీస్ వారు ఆకాశ్ ,సురేష్, కిరణ్ రెడ్డి గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షర్మిళ మేడం తెలుగును వారికి ఒరియా భాషలోకి తర్జుమా సేసి చెప్పటం జరిగింది. ఒరియా మహిళలు అభద్రతా భావానికి లోను కావాల్సిన అవసరం లేదని వారికి పోలీసు సోదరులు , మహిళా పోలీసులు రక్షణ గా ఉన్నామని స్పష్టం చేయడం జరిగింది. అలాగే ఎటువంటి వేధింపులు వున్న పోలీసుల సహకారం కోసం 100 , 9440796529 నంబర్స్ ఇచ్చి సమాచారం ఇవ్వ వచ్చు అని తెలియ చేయడం జరిగింది. వివిధ సైబర్ నేరాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించడం జరిగింది.

## కామ్రేడ్ వినోద్ మిశ్రా వర్ధంతి సభ

**సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



వినోద్ మిశ్రా 26 వ వర్ధంతి సభను సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు పాల్గోన్నారు.ఈ సందర్భంగా ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ వినోద్ మిస్రా చెప్పినట్లు సమస్యలన్నీ వీధుల్లోనే పరిష్కరించబడతాయని, ఫాసిస్ట్ లకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని దీనికి యువత నాయకత్వం వహించడానికి ముందుకు రావాలని, విప్లవం ఎర్ర పథకాన్ని దృఢంగా చేపట్టి పటిష్టమైన కమ్యూనిస్టు పార్టీని గ్రామీణ పేదల శక్తివంతమైన ఉద్యమాన్ని నిర్మించడం ద్వారానే కషాయి శక్తులకు వ్యతిరేకంగా పోరాడగలుగుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి నాగేశ్వరరావు,గుర్రం వీరబాబు, ఆర్ నాగమణి, బర్రె నూకరాజు, ఎం రాఘవ,సాగే సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ వినోద్ మిశ్రాకు ఘన నివాళులు

**సి పి ఐ( ఎం ఎల్ ) వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలో బాలాజీ చౌక్ సెంటర్లో వినోద్ మిశ్రా 26వ వర్ధంతి సందర్భంగా సిపిఐఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం వినోద్ మిశ్రా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం వినోద్ మిశ్రా పార్టీ శ్రేణులు ర్యాలీగా బయలుదేరి వినోద్ మిశ్రా కాలనీలో ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కోసిరెడ్డి గణేశ్వరావు మాట్లాడుతూ సిపిఐఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ వ్యవస్థాపకుడు పేద ప్రజల హృదయాలనుండి దూరమయ్యారని ప్రజల మధ్యలో లేకపోయినా ప్రజల కోసం విప్లవ రహదారివేయడం ఎవరు మరవ లేమని, సిపిఐ ఎంఎల్ ఉద్యమంలో ప్రధాన విప్పుల సూర్యుడని వారి ఆశీర్వమే పేదలకు మనోబలం ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాగులపల్లి అర్జునుడు,కందుల క్రాంతి కుమార్,చందక ప్రసాద్, సోముల కుశల,గునాపు సాయి,వంశీ, గుమ్మడి రాజేష్, మాడెం బాబురావు, పందిరి సుబ్బారావు,వడ్డాది గంగా, కాకర అర్జున్,రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో వేతనదారులకు పనులు కల్పించాలి

ప్రజా భూమి గండేపల్లి .



క్షేత్రస్థాయిలో వేతనదారులకు సకాలంలో పనులు కల్పించాలని ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ రివ్యూ సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ రివ్యూ సమావేశంలో క్షేత్రస్థాయిలో వేతనదారులకు పని కల్పించు సమయం పైన, సరాసరి వేతనం,అగ్రి అల్లైడ్ పనుల పైన సమీక్షించినారు. తప్పనిసరిగా ప్రతి వేతనం దారునికి రూ 300 లు వచ్చే విధంగా పనిచేయించాలని క్షేత్రస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలియజేశారు. పని అడిగిన వారందరికీ పని కల్పించి మండలానికి ఇచ్చినటువంటి టార్గెట్ ను పూర్తి కావాల్సిందిగా సూచించారు. సమావేశంలో ఏపీవో ఆర్ గంగాభవాని, ఎన్ఆర్ఈ జిఎస్ సిబ్బందిపాల్గొన్నారు.

## ఘనంగా వినోద్ మిశ్రా వర్ధంతి సభ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో దివంగత నేత వినోద్ మిశ్రా 26వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు మాట్లాడారు. భారత కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఒక తాటిపై తీసుకురావడానికి ఆయన తీవ్రంగా ప్రయత్నం చేశారని విప్లవ పార్టీని ఒక ప్రజా విప్లవ పార్టీగా తీర్చిదిద్దడంలో అమోఘమైన పాత్ర పోషించారని వారన్నారు. ఈరోజు బిజెపి అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ దేశంలో జరుగుతున్న విప్లవుద్యమాల్ని ప్రజా క్షేత్రంలో నికి తీసుకురడానికి ఆయన తీవ్రంగా కృషి చెసారు అని అన్నారు ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఆయన రచనలే మార్గదర్శకంగా ఉన్నాయని ఆయన భారత దేశ ఉద్యమ దశికుడు అని వారు కొనియాడారు. ఆదానితో కుదుర్చుకున్న ఒప్పందాలను తెలుగుదేశం పార్టీ పూర్తిగా రద్దు చేసుకోవాలని దానిలో ఉ వ్యు దోషులు పై ఎంక్వయిరీ జరిపి చర్య తీసుకోవాలని వారన్నారు ఇంకా ఈ సమావేశంలో నాగులపల్లి రమణ, రావు నాగులపల్లి అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## నియోజకవర్గంలోని పేదలకు సొంత ఇంటి.కలనెరవేరస్తాం శాసన.సభ్యులు కందుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్-2 లో నిలిచిపోయిన గృహాల పునరుద్ధరణకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శ్రీకారం చుట్టారు. మంగళవారం కాలనీలోని లబ్ధిదారుల ఎమ్మెల్యే సమావేశమయ్యారు. త్వరలో కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పన కోసం 40 కోట్లు నిధులు మంజూరు కాబోతున్నాయన్నారు. గతంలో ఉన్న గృహాల స్కీం ను రద్దు చేసి కొత్త స్కీంలో గృహాలు నిర్మించుకునేలా చేస్తామన్నారు. దీని కోసం అప్పట్లో తీసుకున్న మొదటి దశ నిర్మాణ బిల్లు నగదును చెక్కిస్తే కొత్తం స్కీం లో చేరొచ్చన్నారు. సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా నారాయణ రెడ్డి గతెలిపారు. రాబోయే రోజుల్లో మార్కాపురం జిల్లా అయితే ఈ కాలనీ రూపు రేఖలే మారుతాయి అన్నారు. గత ఐదేళ్లు వైకాపా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పై పూటకో అబద్ధపు మాటలు చెప్పి కాలం వెల్లబుచ్చారన్నారు. ఇటీవల కూడా జరిగిన సమావేశంలో ప్రాజెక్టు పూర్తి అయిందని వైకాపా అధినేత జగన్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. పునరావాస కాలనీలకు డబ్బులు చెల్లించని నువ్వు ప్రాజెక్ట్ పూర్తి చేశామనిఎలా చెబుతున్నావని విమర్శించారు.

## శనగలో తెగుళ్ల నివారణకు చర్యలు

ప్రజాభూమి, పులివెందుల



శనగ పంటలో తెగుళ్ల నివారణకు తగు చర్యలు తీసుకుంటే మంచి దిగుబడి సాధించవచ్చు అని ఊటుకూరు ఎస్ఎంఎస్ డాక్టర్ మహేశ్వరి, డిడిఏ రమణా రెడ్డి లు అన్నారు బుధవారంపులివెందుల మండలంలో గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం మీద రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనగలు వేరు కుళ్ళు తెగుళ్లు గమనించినచో రైతులు హెక్సా కొనజల్ రెండు మిల్లీలీటర్లు / లీటర్ నీటికి లేదా కార్బన్డిజం,మ్యాంగో జిప్ రెండు గ్రాములు అలాగే 19.19.19,10 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొదలు తడిచేలాగా పిచికారి చేసుకోవాలనితెలియజేశారు. ప్రతి ఒక్క రైతు తమ పొలాల్లో మట్టిని పరీక్ష చేసుకోవాలని తెలియజేశారు అలాగే రైతులకు సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఏవో నాగభూషణ్ రెడ్డి, పులివెందుల ఏవో జి నాగలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు, పులివెందుల మండల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి పులివెందుల టౌన్ (లింగాల)



లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పైడిపాల్ల పక్కిరప్ప ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు బాబా హుస్సేన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వైకాపా రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్ తో కలసి బాబా హుస్సేన్ వేముల మండలం వేల్పుల గ్రామ సమీపంలో ఉన్న మదర్సాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా హుస్సేన్ మాట్లాడుతూ తన తండ్రి వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నామని అందులో భాగంగా వృద్ధాశ్రమంలో, మదర్సాలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పకీరప్ప కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరాలో అంతరాయం కలగనుందని మున్సిపల్ కమిషనర్ రాముడు ప్రజలకు తెలియజేశారు. పులివెందుల పట్టణమునకు నీటిని సరఫరా చేయు నక్కలపల్లి ట్యాంక్ వద్ద పైప్ లైన్ మరమ్మతులకు గురి కావడంతో 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు తేదీ (గురువారము నుండి శనివారము) వరకు పులివెందుల పట్టనములోని బాకరపురము, గుంత బజార్, నగరిగుట్ట, రాజీవ్ కాలనీ, ఇస్లాంపురం, సియోన్ పురం, శ్రీనివాస్ హాల్ వెనుక ప్రాంతము, రాజా రెడ్డి కాలనీ,రాజా శేఖర్ రెడ్డి కాలనీ లకు నీటి సరఫరా అంతరాయము కలగనుందని ఆయన తెలిపారు. 22వ తేదీ ఆదివారము యధావిధిగా నీటి సరఫరా జరుగుతుందన్నారు. ఏదేని అత్యవసర నీటి సరఫరా కొరకు అసిస్టెంట్ ఇంజనీర్ సెల్ నెం. 93989 18446 కు ఫోన్ చేస్తే పురపాలక సంఘ నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయబడుతుందన్నారు. కావున ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకొని పులివెందుల మున్సిపాలిటీ కి సహకరించాలని కమిషనర్ రాముడు ప్రజలను కోరారు.

## సినీ ఫక్కీలో.....గోల్డ్ షాపులో తుపాకీతో బెదిరించి ఆభరణాల చోరీ....

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడలో పట్టపగలు ఒక దొంగ తుపాకీతో హల్‌చల్ చేసి బంగారం షోరూమ్‌లోకి చొరబడి ఉద్యోగిని బెదిరించి ఆభరణాలు దోచుకెళ్లిన వైనం...సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఏటివార రోడ్డులోని అటవీశాఖ కార్యాలయం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకొని,అతడి వద్ద నుంచి తుపాకీతో పాటు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.
నిందితుని వద్ద డమ్మీ తుపాకిగా గుర్తించి స్వాధీనం చేసుకుని వన్ టౌన్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ గ్రాండ్ క్రిస్మస్ సంబరాలు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని డ్వాక్రా సెంటర్ నందు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ దేవునికి మహిమ కరంగా జరిగినది.ఈ గ్రాండ్ క్రిస్మస్ కి ముఖ్య అతిథిగా గౌరవనీయులు మార్కాపురం సబ్ కలెక్టర్ శ్రీ సహాదిత్ వెంకట్ త్రివినాగ్ విచ్చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి జె.ఎల్ యమ్ నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ఆవిష్కరించడం జరిగింది. బెంగుళూరు మహా నగరం నుంచి విచ్చేసిన దేవుని దాసులు డాక్టర్ మునియప్ప గారు క్రిస్మస్ సందేశం అందిస్తూ క్రీస్తు పుట్టుక సర్వమానవాళికి సంతోషం, సమాధానం, రక్షణ తెచ్చిందని తెలియజేయడం జరిగింది.జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్




మరియు డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం.శేఖర్ గారు ఈ గ్రాండ్ క్రిస్మస్ కి 400 మంది పేదలకు, వికలాంగులకు పాస్టర్స్ మరియు పాస్టరమ్మల కుటుంబ ములకు నూతన.వస్త్రములుబహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ట్రెజరర్ బెన్ని సునీతారూత్, జె.ఎల్ యమ్ కో ఆర్డినేటర్ యమ్ యస్ విజయ్ కుమార్ సూపర్వైజర్స్ సింగా ఏసన్న, బుట్టి దిలీప్ కుమార్, రామ్ సింగ్ నాయక్, ఏడు కొండలు, సాల్మన్, చాట్ల సాగర్, తిమ్మిరి ఇశ్రాయేలు మరియు మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ జి.సి మెంబర్ విలియమ్ బాబు, తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ సంఘకాపరి పి అమృత్ తేజ్, వెలుగు ఏ.పి.యమ్ దుగ్గెం పిచ్చయ్య పాల్గొనడం జరిగింది.




## శానిటేషన్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాల లో పనిచేస్తున్న శానిటేషన్, వాచ్మెన్ కార్మికుల ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె యం రఫీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు, వాచ్మెన్ లకు జులై నుండి వేతనాలు చెల్లించ కుండా ప్రభుత్వం వారి చేత చాకిరి చేయించు కుంటుందని, అతి తక్కువ వేతనం రూ6000 వేతనం వారికి చెల్లిస్తుందని అది కూడా ఆరు నెలల గా కార్మికులకు ఇవ్వకపోవటాన్ని ఆయన ఖండించారు. చాలీచాలని వేతనాలు. సక్రమంగా ఇవ్వక పోవడంతో వారి



కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నిం చారు. పేద బడుగు బలహీన వర్గాల వారు ఈ వృత్తిని నమ్ముకొని పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్నారని వారికి నెలలు తరబడి వేతనాలు ఇవ్వకుంటే కార్మికుల కుటుంబాలు ఎలా జీవిస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వేతనాలు లేక కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రారంభవకముందే స్కూల్ కి వచ్చి పారిశుద్ధ పనులు చేస్తూ పాఠశాల మూసే వరకు అంటే ఎనిమిది గంటలు పైగా పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. కనీస వేతన చట్టాన్ని కార్మికులకు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతలు యూనిఫాం ప్రభుత్వం అందించాలని ఆయన అన్నారు.కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబెన్, మండల నాయకులు జి నాగరాజు, శానిటేషన్ యూనియన్ ననాయకులు లక్ష్మీ, చంద్రకళ, మహా లక్ష్మి, కళావతి, రామలక్ష్మి, రమాదేవి వాచ్మెన్ యూనియన్ నాయకులు రాజశేఖర్, కాశయ్య, యాకోబు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఉమ్మడి వనరుల అభివృద్ధి సమావేశం

ప్రజాభూమి, వేముల

మండలస్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సమావేశం ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి 50 మంది వివిధ గ్రామాల ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. ఫౌండేషన్ ఫర్ ఎ కలాజికల్ సెక్యూరిటీ సంస్థ సిబ్బంది క్లస్టర్ కోఆర్డినేటర్ జి లావణ్య మాట్లాడుతూ ఉమ్మడి భూమి అయినటువంటి రెవెన్యూ కొండలు గుట్టలు, వాగులు, వంకలు, చెరువులు, మొదలుగునవి కాపాడవలసిన బాధ్యత మన అందరిదీ వీటిని అభివృద్ధి చేసుకొని కాపాడుకోకుంటే భవిష్యత్తులో మానవ మనుగడ కష్టమవుతుందని గ్రామాల ప్రజల జీవనాధారం లేక వలసలు వెళ్ళవలసి ఉంటుంది అని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో బి.వి ఎస్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వనరుల్లో కానీ భూమి మీద కానీ ఎక్కడైతే చెట్లు ఎక్కువగా ఉంటాయో అక్కడ వర్షాలు ఎక్కువ పడే అవకాశం ఉంటుంది ఈ పడిన నీటిని మనం వ్యవసాయ అభివృద్ధి, పశువులకు మేత మరియు అనేక రకాల అవసరాలకు ఈ నీటిని ఉపయోగించుకోవచ్చు అని ఆయన అన్నారు. అనంతరం ఏపిఎం డి ఆర్ డి ఏ ఆంజనేయులు మాట్లాడుతూ సహజ వనరులైనటువంటి భూమి నీరు వృక్షాలు జంతువులు వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ అని ఆయన తెలిపారు.




సహజ వనరుల ఆవశ్యకత గురించి సుస్థిర అభివృద్ధి గురించి క్లుప్తంగా తెలియజేశారు. ఉపాధి హామీ సిబ్బంది ఏ.పీ.ఓ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి పనుల ద్వారా లబ్ధి పొందుటకు ప్రతి గ్రామం నుండి ప్రజలు ముందుకు రావాలని పండ్ల తోటలు పెట్టుకొనుటకు వీటి ద్వారా ఆర్థికంగా లబ్ది పొందుటకు భూమి కలిగిన ప్రతి రైతు ముందుకు రావాలని అన్నారు. ఈ సమావేశంలో డి ఎల్ పి ఓ ఏ. శ్రీ రమాదేవి అలాగే ఈవో( పి ఆర్%డ% ఆర్ డి) బి. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు భవన్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల

క్రిస్ మస్ పండుగను పురస్కరించుకుని స్థానిక ఎస్టీయు భవన్ లో సెమీ క్రిస్ మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోరుమామిళ్ల రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన, జిల్లాకమిటీ కోకన్వీనర్ ఇ.ఆనంద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సంధర్భంగా క్రిస్ మస్ కేక్ ను కట్ చేసి,పరస్పరం ముందస్తు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సంధర్భంగా ఎస్.ఎ.కాశినాయన ఎంఇవో ఓ.నిర్మల మాట్లాడుతూ మానవులంతా సోదరభావంతో మెలగాలన్నారు. ఒకరినొకరు గౌరవించు కుంటూ, భారతదేశ లౌకికవాదాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. ఏసుక్రీస్తు కూడా ప్రపంచశాంతికి ప్రతిఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని మరువరాదని చెప్పారన్నారు. తమ మతాల పట్ల విశ్వాసమున్నప్పటికీ, ఇతర మతాలను కూడా గౌరవించడంబాధ్యతగా గుర్తెరగాలన్నారు.ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం లు మాట్లాడుతూ ప్రతి భారతీయుడు భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడాలన్నారు. పరమత సహనం,సోదరభావం, ఐకమత్యం కలిగి ఉండాలన్నారు. కులాలు వేరైనా,మతాలు వేరైనా మనమంతా భారతీయులం అనే భావన విడిచి పెట్టరాదన్నారు. "మానవుడే మాధవుడు" అనే విషయాన్ని గుర్తుంచుకుని సాటి మానవులకు సేవ




చేయాలన్నారు. రక్తదానం,నేత్రదానం,అవయవదానం లాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో యువత ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్లు, ఓ.చంద్రహాసరెడ్డి,,జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు,గురయ్య, వెంకటరామయ్య, జి.శ్రీనివాసులు, జి.రమణయ్య, సీనియర్ నాయకులు బాలరాజు, బి.సుబ్బారెడ్డి, కుళ్లాయప్ప, కస్తూరి శ్రీనివాసులు,ఎం.నారాయణరెడ్డి,మండలశాఖల బాధ్యులు పుల్లయ్య,వి.వి .నారాయణ,జయరామిరెడ్డి, బి.ఎస్వీ.ప్రసాద్, బి.శ్రీనివాసులు, భాష, వెంకట సుబ్బయ్య, రాజ, డి.వి.నారాయణరెడ్డి, ఓబులేసు,పిచ్చయ్య, ఎం.సి.గురయ్య, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు దీటుగా సివిల్స్ శిక్షణ

- బీసీ సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- త్వరలో అమరావతిలో శాశ్వత సివిల్స్ స్టడీ సర్కిల్ ప్రాంగణం
- రాష్ట్ర బీసీ సంక్షేమంబీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమంబీ చేనేత, జౌళి శాఖామంత్రివర్యులు ఎస్.సవిత

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

కార్పొరేట్ స్టడీ సర్కిళ్లకు దీటుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని బీసీ సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని.. అభ్యర్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమంబీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమంబీ చేనేత, జౌళి శాఖామంత్రివర్యులు ఎస్.సవిత అన్నారు.బుధవారం విజయవాడ రూరల్, గొల్లపూడిలో రాష్ట్ర బీసీ సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను మంత్రి సవిత.. శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులతో కలిసి ప్రారంభించారు. డిజిటల్ తరగతిగదులు, డిజిటల్ లైబ్రరీ, డిస్కషన్ రూమ్స్ తదితరాలను కూడా ఆమె ప్రారంభించారు. మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ 600 మంది అభ్యర్థులు అర్హత పరీక్ష రాయగా.. 100 మంది ఉచిత సివిల్స్ శిక్షణకు ఎంపికయ్యారని వివరించారు. యువత స్టడీ సర్కిల్‌లోని అవకాశాలను ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. దార్శనిక ముఖ్యమంత్రి తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టారని.. అంతటితో ఆగకుండా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ శిక్షణ అందించేందుకు చొరవచూపారన్నారు. త్వరలో ఆన్‌లైన్ డీఎస్సీ శిక్షణను కూడా ప్రారంభించనున్నట్లు వివరించారు. ఒక్కో సివిల్స్ అభ్యర్థికి దాదాపు రూ. 2 లక్షలు ఖర్చవుతుందని.. ఖర్చుకు వెనకాడకుండా ప్రభుత్వం సివిల్స్ స్టడీ సర్కిల్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అభ్యర్థులు కష్టపడి చదివి, సివిల్స్‌లో మంచి ఫలితాలు సాధించి మంచిపేరు తీసుకురావాలని అభ్యర్థులకు సూచించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ సాకారానికి గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉప ముఖ్యమంత్రి సారథ్యంలో ఎన్‌డీఏ ప్రభుత్వం కృషిచేస్తోందని.. నవ్యాంధ్ర నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.
ప్రస్తుతం తాత్కాలిక భవనంలో సివిల్స్ స్టడీ సర్కిల్ కొనసాగుతోందని.. గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో త్వరలో అమరావతిలో శాశ్వత ప్రాతిపదికన మంచి వాతావరణంలో సివిల్స్



స్టడీ సర్కిల్ ప్రాంగణం ఏర్పాటవుతుందని.. ఇందుకు సంబంధించి డీపీఆర్‌ను సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు.సివిల్స్ కష్టం.. క్లిష్టమే అయినా సాధ్యమయ్యేదే: ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచిగా ఉపయోగించుకొని సానుకూల దృక్పథంలో యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఇప్పటికే తొలి మెట్టును దాటారని.. బాగా కష్టపడి చదివి, సివిల్స్ పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు. సివిల్స్ కష్టం.. క్లిష్టమే అయినా సాధ్యమయ్యేదేనని.. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పైకి ఎదగాలన్నారు. కష్టపడుతూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని ఎలా సాధించవచ్చనే విషయానికి ట్వల్త్ ఫెయిల్ చిత్రం నిదర్శమన్నారు.
మెయిన్స్‌కు ప్రిపేరవుతూ ప్రిలిమ్స్‌కు ప్రాక్టీస్ చేయాలి: శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుతిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏమి చదవాలి? ఎలా చదవాలి? అనేదానిపై స్పష్టమైన అవగాహన ఏర్పరుచుకొని ముందుకు సాగితే సివిల్స్ విజయం సాధ్యమేనని స్పష్టం చేశారు. సివిల్స్ స్టడీ సర్కిల్‌ను సద్వినియోగం చేసుకొని వందకు వందమంది అభ్యర్థులు వచ్చే ఏడాది ప్రిలిమ్స్‌లో అర్హత సాధించి.. మెయిన్స్ ఆపై గెలుపు దిశగా అడుగులేయాలన్నారు. మెయిన్స్‌కు ప్రిపేరవుతా ప్రిలిమ్స్‌కు ప్రాక్టీస్ చేసినప్పుడే విజయం సాధ్యమవుతుందని.. ఈ విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని సూచించారు. తానుకూడా ఎకనామిక్స్ క్లాస్‌లు తీసుకుంటానని శ్రీనివాసరావు తెలిపారు.
బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, సెక్రటరీ పోలా భాస్కర్ తదితరులు అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు, విజయానికి సోపాలను వివరించారు.కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఎన్‌టీఆర్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సు

## సమస్యలను అడిగి తెలుసుకుంటున్న స్పెషలాఫీసర్ బ్రహ్మయ్య



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండలంలోని మంటపంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం నాడు రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ రెవెన్యూ సదస్సులో పలు విషయాలు భూ సమస్యలపై ప్రజలు ను స్వయంగా మండల స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య ప్రజల ను పలు సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం దిశగా అడుగులు వేయాలని అధికారులకు సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, మండల తాసిల్దార్ వెంకటరమణమ్మ,డిప్యూటీ తాసిల్దార్ అంజనా గౌరి ,మండల సర్వేన ప్రియాంక , మంటపంపల్లె విఆర్ఓ శ్రీనివాసులు ,రెవెన్యూ సిబ్బంది, సర్పంచ్ వెంకటయ్య ,ఎంపిటిసి సుంకేసుల భాష , మండల టిడిపి నాయకుడు ముద్దుకృష్ణారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు మండల ఉపాధ్యక్షుడు మౌలాలి శంకర్ రెడ్డి ,షరీఫ్ ,బాదుల్లా ,చంద్రమౌళి, చంద్రబాబు, వెంకటసుబ్బారెడ్డి టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# భారతదేశ గొప్పతనానికి జాతీయ సమైక్యతే కారణం

## రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మెజీషిట్ డాక్టర్ పసుపులేటి శంకర్



ప్రజా భూమి ఒంటిమిట్ట:

భిన్నంత్వములో ఏకత్వము కల భారత దేశ గొప్పతనానికి జాతీయ సమైక్యతే కారణమని ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు రాజంపేట స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. బుధవారం నాడు నంద్యాల జిల్లా పాణ్యంలోని శ్రీ రాజీవగాంధీ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలోని విద్రార్థులకు జాతీయ సమైక్యత జీవితము విలువలు వృత్తి నైపుణ్యము తదితరాగురించి ప్రశాంగించన అనంతరము కళాశాల యజమాన్యము డాక్టర్ శంకర్ ను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమములో కళాశాల చైర్మన్ శాంతిరాముడు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జయచంద్రప్రసాద్, డైరెక్టర్ అశోక్ కుమార్ ప్రాజెక్ట్స్ కొ ఆర్డినేటర్ డాక్టర్ సోఫియా ప్రియదర్శిని చెన్నకేశవ కన్స్ట్రక్షన్స్ అధినేత గుణిపాటి చిన్నరాయుడు గాజుల వెంకట రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం, అక్రమ రవాణాలో కోర్టు తీర్పు

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో తమిళనాడు రాష్ట్రానికి చెందిన, పొన్నవ్, పలని, అనే ముద్దాయికి తిరుపతి, కోర్టు తీర్పు ఇచ్చినట్లు ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ఓబులేసు తెలియజేశారు, సిద్ధవటం మండలంలోని ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సిద్ధవటం, బీట్ నందు చంచల చలిమి వల్ల అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగల స్మగ్లింగ్ చేస్తుండగా అప్పటి ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో 2018,అక్టోబర్,15 తేదీన ముద్దాయిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచారు తిరుపతి, రెడ్ శాండిల్,అడిషనల్, సెషన్స్ కోర్టు బుధవారం ఐదు సంవత్సరాలు శిక్ష, రూ,6 లక్షల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు వెల్లడించినట్లు అటవీ శాఖ సిబ్బంది తెలియజేశారు.

# మా భూమిని దౌర్జన్యంగా కబ్జా చేసి ఆక్రమించారు

## నా భూమిని నాకు ఇప్పించండి రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ కు వినతి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన రెవెన్యూ సదస్సు లో ఉదయ భాస్కర్ రెడ్డి తహసీల్దార్ కు వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న 459/1లో 19 సెంట్లు 459/2లో 62 సెంట్లు రామాంజనేయరెడ్డి, శ్రీనివాసులు, రఘునాథ్ రెడ్డి ,మాధవరెడ్డి, ఆలీ భాష లు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని ఆయన అన్నారు. ఈ భూమి మా తండ్రి తాళ్లపల్లె గంగిరెడ్డి పిత్రాజితం అన్నారు. నా పేరు మీద ఉన్న భూమిని వారు దౌర్జన్యంగా ప్లాట్లు వేసుకున్నారన్నారు. నాపై దయవుంచి నా భూమిని నాకు ఇప్పించాలని, నా భూమి వద్దకు పోతే నాపై దౌర్జన్యం చేస్తున్నారని తహసీల్దార్ నజీర్ కు వినతి పత్రాన్ని అందజేయ డం జరిగిందన్నారు.

# రహదారుల విస్తరణకు సహకరించాలి

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కి వినతి పత్రం అందజేసిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



జిల్లాలోని ప్రధాన రహదారుల విస్తరణకు సహకరిం చాలని కడప పార్లమెంట్ సభ్యులు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పలు రోడ్ల స్థితిగతులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు కడప జిల్లా నుండి ప్రకాశం జిల్లాకు వెళ్లే ముఖ్యమైన రహదారి, ఏడాది పొడవునా భారీ ట్రాఫిక్‌తో రద్దీగా ఉండే రహదారి అని కావున కడప జిల్లాలోని ఎన్ హెచ్ -716లో భాకరాపేట నుండి ప్రకాశం జిల్లాలోని ఎన్ హెచ్ -544 డి లో బద్వేల్ ఎన్ హెచ్-67, పోరుమామిళ్ల ఎన్ హెచ్-167 %దీ% మీదుగా బెస్తవారిపేట వరకు కి.మీ. 0/0 నుండి 140/00 వరకు గల రహదారిని జాతీయ రహదారిగా అప్‌గ్రేడేషన్ చేయాలని కోరారు. అలాగే రేణిగుంట-ముద్దనూరు రోడ్డు ( ఎన్ హెచ్ -716) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అత్యంత ముఖ్యమైన జాతీయ రహదారులలో ఒకటి అని, ఈ రోడ్డు ఆంధ్రప్రదేశ్‌లోని కోడూరు, రాజంపేట, కడప, కమలాపురం, యర్రగుంట్ల, చిలమకూరు మరియు ముద్దనూరు మొదలైన ముఖ్యమైన పారిశ్రామిక, వాణిజ్య పట్టణాల గుండా వెళుతుందని, ఇంకా అనేక సంఖ్యలో కడప స్లాబ్ పరిశ్రమలు, భారతి, జువారీ, ఐసిఎల్ వంటి ముఖ్యమైన సిమెంట్ పరిశ్రమలు,ముఖ్యమైన థర్మల్ పవర్ ప్లాంట్, రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ చుట్టుపక్కల ఉన్నాయన్నారు . ఈ రహదా రిపై ట్రాఫిక్ తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని.

ఈ రహదారిపై ముఖ్యంగా వాణిజ్య వాహనాలు పెద్ద ఎత్తున ప్రయాణిస్తాయన్నారు. మైదుకూరు, పోరుమామిళ్ల మీదుగా వెళ్లే జాతీయ రహదారి నెం.167 విస్తరణ కు సంబంధించి మునుపు ఈ హైవే ని వనిపెంట గ్రామం మధ్యలో నుండి వెళ్లే లా ప్రతిపాదించడం జరిగిందని, ఎందుకనగా ఈ రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ భూములు ఉండడం తోపాటు ఈ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా చిన్న చిన్న దుకాణాలు ఎక్కువగా ఉన్నాయన్నారు . కాని పైన ప్రతిపాదనలు పక్కన పెట్టి పై రహదారి ని బైపాస్ రోడ్డు నుండి నిర్మిస్తుండడంతో. ఈ బైపాస్ నిర్మాణం వల్ల తమ వ్యాపారం బాగా దెబ్బతింటుం దని, వారి దుకాణాలు మూతపడుతాయని వారు భయపడుతున్నారని,ఈ రోడ్డు విస్తరణ కోసం వనిపెంట గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా సరిపడా భూమి ఉంది. ఇంకా, చాలా మంది గ్రామస్తులు గ్రామంలో హైవే ప్రయోజనం కోసం తమ భూమిని విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు .కావున వనిపెంట గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులకు ఎంతో ఊరట కలిగించే ప్రతిపాదిత హైవే విస్తరణను వనిపెంట గ్రామం ద్వారానే నిర్మించాలని ఆయన కోరారు . ఈ రహదారుల విస్తరణకు సంబంధించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

## కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




ప్రజలు రెవెన్యూ సదస్సులనుసద్వినియోగం చేసు కోవాలని,రైతుల సమస్యలను తెలుసుకునేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని అహోబిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ నజీర్అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పడుతున్న కష్టాలను ప్రభు త్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించేందుకే రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను పరి ష్కరింప చేసుకోవాలన్నారు. అనంతరం నగిరి గుట్టలో భూములు కోల్పోయిన వారు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు మా భూములు ప్రభుత్వం తీసుకుందని ఇంతవరకు నష్టపరిహారం కూడా చెల్లించలేదని మా భూములు మాకు ఇప్పించాలని ఆయన దృష్టికితీసుకొచ్చారు. ఇన్ని సంవత్సరా లుగా భూములు కోల్పోయి ఎందుకు మీరు అధికా రులను ఆడగకుండా ఉన్నారని వారిని మీకు సంబంధించిన పత్రాలను తహసిల్దార్ కు అందజే యాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రెవిన్యూ సదస్సులో రైతుల సమస్య లనుసానుకూలంగా విని అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆదేశా ల మేరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సులో భూమి , రెవెన్యూ సమస్యలపై ఇచ్చే అర్జీల్లోని అంశాలకు సంబంధించి రికార్డులు సక్రమంగా ఉంటే సత్వరమే పరిష్కారందక్కుతుందన్నారు .రెవెన్యూ పరిధిలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తూ వస్తు న్నామని భూ సమస్యలు ఏవైనా ఉంటే నిర్భయం గాతెలపాలన్నారు. ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో డిటి శివ మోహన్, ఆర్ఐ షేక్షావల్లి, సర్వేయర్ సుబ్బన్న, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికల బిల్లులు రాజ్యాంగానికి వ్యతిరేకం

## కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది

## కడప డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి

ప్రజా భూమి, కడప సిటీ :



బుధవారం కలసపాడు నుండి ఎన్.డి. విజయ జ్యోతి ఒక ప్రెస్ నోటును విడుదల చే స్తూ,కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ జమి లి ఎన్నికలను అమలు చేయ డానికి లోక్సభలో రెండు బిల్లు లు ప్రవేశపెట్టడం,వాటిని సం యుక్త పార్లమెంట్ కమిటీకి పం పించడం చట్ట వ్యతిరేకమని పే ర్కొన్నారు. మొదటి బిల్లు లోక్స భ,రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరగడం. రెండవ బి ల్లు కేంద్ర పాలిత ప్రాంతం సవర ణబిల్లు,పుదుచ్చేరి,ఢిల్లీ, జ మ్మూ,కాశ్మీర్ వీటికి కూడా లో క్సభ తో పాటు ఎన్నికలు జరగాలని బిల్లు ఉద్దేశం అని ఆమె అన్నారు . ఈ చర్య రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణంపై దాడిగా ఉందని,లోక్సభకు అ వసరమైన శాసన అధికారాన్ని మించినదిగా ఉందని ఆమె అ న్నారు. రాజ్యాంగ సవరణ వల్ల రాష్ట్ర శాసనసభల అధికారాన్ని క్షీణింపజేస్తూ,ప్రజల నిర్ణ యాధికారాన్ని కించపరచడం గా ఉందన్నారు. ఇది ఎన్నికల సంస్కరణ కాదని, కేవలం ఒక వ్యక్తి కోరికను,కలను నెరవేర్చ డానికి తీసుకున్న చర్య మాత్ర మేనని ఆమె విమర్శించారు. ఈ బిల్లులు ఎన్నికల కమిష న్కు అతిగా అధికారాలు కట్ట బెడతాయని పేర్కొన్నారు. ప్రజలు ఐదు సంవత్సరాల పాటు ప్రభు త్వాన్ని ఎంచుకునే హక్కు ను ఈ జమిలి ఎన్నికల ద్వారా హరించరాదని ఆమె స్పష్టం చే శారు. ఈ బిల్లులు పరోక్షంగా అ ధ్యక్ష శాసన విధానాన్ని ప్రవేశ పెట్టడమేనని,ప్రజల ఓట్ల విభ జన ద్వారా ప్రభుత్వానికి రాజ కీయంగా సవాలు తల పెడతా యని అన్నారు. మంగళవారం 461 మంది ఎంపీలు హాజరైన ప్పటికీ, రాజ్యాంగ సవరణకు అవసరమైన రెండు-మూడవ వంతు మెజారిటీ (307 ఎంపీ ల ఓట్లు)ప్రభుత్వానికి లభించ లేదని ఆమె తెలిపారు. మంగ ళవారం ఈ బిల్లులపై ఓటింగ్ జరిగి ఉంటే,బిల్లులు ఆమోదం పొందేవి కావని వివరించారు. ఇది కొత్త పార్లమెంట్ భవనం లో తొలిసారి ఎలక్ట్రానిక్ ఓటిం గ్ సిస్టమ్ ఉపయోగించిన సందర్భమని,ఈ బిల్లులకు కాంగ్రె స్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకం వ్యక్తం చేసిందని ఆమె అన్నారు.

# మండలంలోని ప్రతి గ్రామం లోని స్మశాన భూములను రికార్డులో పొందుపరచాలి :సీపీఐ డిమాండ్

## పోరుమామిళ్ల పట్టణానికి 10 ఎకరాల స్మశాన స్థలాన్ని కేటాయించాలి: సిపిఐ





ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల మండలంలో ప్రతి గ్రామంలోని స్మశాన స్థలాన్ని రికార్డులో చేర్చి స్మశాన భూములకు దారి కేటాయించాలని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, చెన్నయ్య లు రెవెన్యూ అధికారులకు ఆర్ ఐ . సుధాకర్ రెడ్డికి వినతి పత్రాలను ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని ప్రతి గ్రామంలో స్మశాన భూములలో సమాధులు కట్టినప్పుడు అక్కడ రికార్డులో మాత్రం ఉండవు వేరే పేర్ల పైన ఆన్లైన్ ఉంటాయి లేదంటే రికార్డులో ఉండవు ఈ విధంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు అందులో భాగంగా నర్సింగ్ పల్లె , గానుగ పెంట, కవలకుంట్ల, బూరగమానపల్లె , అక్కల్ రెడ్డిపల్లె, రామాయపల్లి, ఎస్ టి కాలనీతో పాటు ప్రతి గ్రామంలో స్మశాన భూములు రికార్డులలో లేకపోవడం వలన చనిపోయినప్పుడల్లా సమస్య వస్తుఉన్నాయి అందువలన అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులో ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా రెవెన్యూ అధికారులు గ్రామాలు సందర్శించి శాశ్వత పరిష్కారం స్మశాన స్థలాలను సర్వే చేసి సబ్ డివిజన్ చేసి రికార్డులో పొందుపరచాలి సిపిఐ మండల సమితిగా డిమాండ్ చేయడం జరిగింది అలాగే పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలోని లక్ష పైబడి జనాభా కలిగి ఉన్న ప్రతిరోజు సమస్య రాకుండా రంగసముద్రం చెరువు పోరంపాకు స్థలం లేక పోరుమామిళ్ల కొండ పోరాంపాకు భూములలో 10 ఎకరాలు భూమిని స్మశాన స్థలానికి కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి గా అధికారులకు నాయకులకు విజ్ఞప్తి మనవి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ, నాయకులు వీరయ్య, రవీంద్ర, శ్రీనివాసులు, ఓబులేసు, భాష, రంగాచారి, యోహాన్, రాయప్ప, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధి సాధన లక్ష్యం: పోరుమామిళ్ల డీఎల్డీవో శ్రీనివాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:




గ్రామాలు సుస్థిర అభివృద్ధి సాధించేలా ప్రజాప్రతినిధులు ఉద్యోగులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని బద్వేల్ డివిజనల్ లెవెల్ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం పోరుమామిళ్ల మండల అభివృద్ధి కార్యాలయ సముదాయంలోని శ్రీ శక్తి భవనంలో ఎంపీడీవో రమణారెడ్డి ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి సాధన పై మండల స్థాయి ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బందికి జరుగుతున్న రెండు రోజుల శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన తొమ్మిది లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే ప్రతి కుటుంబం ఆర్థికంగా ముందుకు సాగేలా చూడాలన్నారు. గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. విద్య, వైద్యం సౌకర్యాలు మెరుగు పడాల్సి ఉందన్నారు. ఈ అంశాలను జీపీడీపీలో పొందు పరచాలని సూచించారు. కార్యక్రమంలో పలు అంశాలను శిక్షణలో పంచాయతీరాజ్ ఏఈ బాల సుబ్రమణ్యం, కార్యదర్శి ఓబులేసు వివరించారు. కార్యక్రమంలో ఏపీఓ రవీంద్రారెడ్డి, ఏపీఎం పిచ్చయ్య, సిడిపిఓ లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తల కోఆర్డినేటర్ నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## ప్రజా దర్బార్ లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందజేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా పులివెందుల నియోజకవర్గంలోని పలు గ్రామా ల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చిన కార్యకర్తలు, ప్రజలతో ఆయన మమేకమై సమస్యలను సావధానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తామన్నారు. మరి కొంతమంది సమస్యలనుసంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే కూట మి ప్రభుత్వలక్ష్యమన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చుకుంటూ వస్తున్నారన్నారు. తొందరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా ఏర్పాటు కు సన్నాహాలు సిద్ధమవుతున్నా యన్నారు.

# పాలిటెక్నిక్స్"లోనూ మిడ్ డే మీల్స్ విన్నవిస్తా

## మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తాం "అనంత" అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి




ప్రజాభూమి బ్యూరో, అనంతపురం

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లోనూమధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో "ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ "ను ఎంఎల్ఏ ప్రారంభించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జయరాం రెడ్డి అధ్యక్ష వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గౌరవ అతిథిగా జడ్పిటిసి సభ్యులు చంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని 17 పాలిటెక్నిక్ కళాశాలలు, 600 మంది క్రీడాకారులతో ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి క్రీడా పోటీల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు బయటికి తీసుకు రావాలని ఎంఎల్ఏ ఆకాంక్షించారు. ఇలాంటి పోటీల ద్వారానే అది సాధ్యమవుతుందని, ఇంత పెద్ద ఎత్తున ఈ క్రీడలు నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకుల్ని అభినందిస్తున్నానని అన్నారు.పాలిటెక్నిక్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, 20 మంది వ్యాయామ సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహిస్తున్న సి.పి.సి క్యాంటిన్ విస్తరణ నిర్మాణపనులకు భూమిపూజ

## జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో భూమిపూజ చేసిన అదనపు ఎస్పీలు



ప్రజా భూమి, అనంతపురం

జిల్లా పోలీస్ సంక్షేమంలో భాగంగా అనంతపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహిస్తున్న సి.పి.సి (సెంట్రల్ పోలీస్ క్యాంటీన్) క్యాంటిన్ విస్తరణ నూతన నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ.ఆర్ ) సి.పి.సి భవనానికి ఆనుకుని నూతన విస్తరణ పనులకు భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు రాముడు, మధు, ఆర్ ఎస్ ఐ మగ్బూల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యకుమార్ , జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, ఆనంద్ , లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి దాతలు ఆర్థిక సహకారం.



ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి చోళ సముద్రం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కేశవమూర్తి, మాజీ ఎంపీపీ వెంకటేష్ ఆర్థిక సహకారం అందజేశారు. ఎన్నారై కేశమూర్తి 11 వేల రూపాయలు ఇవ్వడంతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని పరిశీలించిన మీదట మరికొంత నిధులను అందజేస్తానని జర్నలిస్టులకు తెలియజేశారు. 11 వేల రూపాయలను వెంటనే జర్నలిస్టులకు అందజేశారు. అదేవిధంగా మాజీ ఎంపీపీ వెంకటేష్ 5, 116 రూపాయలను భవన నిర్మాణానికి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,లేపాక్షిలో జర్నలిస్టుల కోసం ఒక భవనాన్ని నిర్మించడం హర్షదాయకమన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం అందరికీ ఆమోదయోగ్యమని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి మరిన్ని నిధులు సమకూర్చే ప్రయత్నాలు చేస్తామని వారు తెలిపారు.

# రథం మరమ్మత్తులకు విరాళాలు అందించండి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పేట వెంకటరమణ స్వామి రథ మరమ్మత్తులకు దాతలు విరాళాలు అందించాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి కోరారు. బుధవారం రథ మరమ్మతులకు సంబంధించిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న రథ మరమ్మత్తులకు దాదాపు రూ. 12 లక్షలు వ్యయం అవుతుందని తెలిపారు. పట్టణంలోని అతి పురాతనమైన దేవాలయ రథ మరమ్మత్తులకు దాతలు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జేపికే రాము, కౌన్సిలర్ రాఘవేంద్ర, నాయకులు వైటీపీ శ్రీనివాస్, రవి, భగీరథ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలోని చాలాస్టన్ సౌత్ క్యారీ ఆన్ యూఎస్ బాటిల్ ఇన్ షిప్ మ్యూజియంను సందర్శించిన పోతిరెడ్డి నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



అమెరికాలోని చాలాస్టన్ సౌత్ క్యారీ ఆన్ యూస్ బాటిల్ ఇన్ షిప్ మ్యూజియంను సందర్శించిన పోతిరెడ్డి నాగార్జునరెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారులు పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్. ఏపీ. ఆయన కుమారుడు సందీప్ రెడ్డి. అమెరికన్ ఫుట్బాల్ ఇండియన్ కెప్టెన్. వారు పరిశీలించడం జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా వాడిన స్టీమర్ యుద్ధ నౌక అందులో ఫైటర్ జట్టు విమానాలు హెలికాప్టర్లు యుద్ధ పరికరాలు అత్యధికమైనటువంటి సౌకర్యాలతో రేడియో టెలిఫోన్. టీవీ. లతో ఆనాడు పాల్గొన్న వారి పేర్లు. ఎన్ని విమానాలను కూల్చివేసినది. ఏ దేశాలపై బాంబులు వేసినది అన్నీ కూడా అక్కడ రాయబడి ఉన్నాయి అని ఆయన అన్నారు.

# హక్కుల పరిరక్షణే రాజ్యాంగ లక్ష్యం - ఘనంగా ప్రపంచ మైనార్టీ హక్కుల దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

బాధ్యతలను గుర్తు చేయడంతో పాటు హక్కులను పరిరక్షించడమే భారత రాజ్యాంగ ముఖ్య ఉద్దేశమని న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను విస్మరించకుండా హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బుధవారం స్థానిక అజీజియా మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రపంచ మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది జి. శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు సుదర్శన్, కళావతి, నవేరా, సంతోషి కుమారి, హబ్సా మాట్లాడారు. భారత రాజ్యాంగంలో అన్ని మతాలు, కులాల వారికి సమానమైన అవకాశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాలు మరింత అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వాలకు రాజ్యాంగం ద్వారా మార్గ నిర్దేశం చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా




మైనారిటీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని ప్రత్యేక రిజర్వేషన్ సదుపాయాలు సైతం అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించి ఉత్తమ పౌరులుగా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో సెల్ ఫోన్ ను కేవలం అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. అదే విధంగా తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ సమాజాభివృద్ధిలో పాలుపంచు కోవాలన్నారు. మైనార్టీల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు, కళాశాలలను సైతం ప్రభుత్వాలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కంటే ప్రస్తుతం ఎన్నో మెరుగైన అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికి తోడు చట్టాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు 18 ఏళ్ల వయసు వచ్చేంతవరకు వివాహం చేసుకోరాదన్నారు. విషయంపై తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. 14 సంవత్సరాల వరకు పిల్లలు తప్పని సరిగా విద్యను నేర్చుకోవాలన్న ఉద్దేశంతో భారత రాజ్యాంగం ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నూర్ షరీఫ్, లోక్ అదాలత్ సిబ్బంది శారద, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమ్మ దేవికి ఒడి బియ్యం నింపిన రమానందన్ దంపతులు

## అమ్మవారిని బెంగళూరుకు పంపిన భక్తులు.

## కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

## వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్.

ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామానికి తీసుకువచ్చిన బెంగళూరు గ్రామ దేవత అన్నమ్మ దేవికి బుధవారం వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో ఒడిబియ్యం నింపి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తైదువలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని చౌడేశ్వరి దేవికి అభిముఖంగా ఉంచి చోళ సముద్రం గ్రామాన్ని, ప్రజలను సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని అర్చకులు అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా అన్నమ్మ దేవికి ప్రత్యేక పూజలను నిర్వహించి హారతులను అందజేశారు. ఈ సందర్భంలో చౌడేశ్వరి దేవి ఆలయ పూజారి ఆలయం నుండి ప్రత్యేకంగా హారతులను తీసుకువచ్చి అన్నమ్మ సమర్పించారు. 101 టెంకాయలను అన్నమ్మ దేవికి రమానందన్ ఆధ్వర్యంలో యువకులు సమర్పించారు. అనంతరం అన్నమ్మ మాతను వివిధ రకాల మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారిని ప్రత్యేక వాహనంలో కి



తీసుకువెళ్లారు. అనంతరం చౌడేశ్వరి దేవి ఆలయం నుండి చోళ సముద్రం టోల్గేట్ వరకు ఊరేగింపుగా అడుగుకో టెంకాయను సమర్పిస్తూ భక్త జన సందోహం మధ్యన అమ్మవారిని అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. టోల్గేట్ సమీపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అమ్మవారిని బెంగళూరుకు ప్రత్యేక వాహనంలో తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో చోళ సముద్రం గ్రామ ప్రజలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజులపాటు అన్నమ్మ దేవి చోళసముద్రం గ్రామంలో భక్తులకు దర్శన మిచ్చింది. నాలుగు రోజులపాటు అన్నమ్మ దేవికి పూజలు, కార్యక్రమాలను నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి వీరభద్రాలయ కమిటీ చైర్మన్,, కార్యనిర్వాహకులు కరణం రమానందన్ కృతజ్ఞతలు తెలిపారు.

# రక్తదానంపై అపోహలు విడనాడాలి -ఎల్.ఆర్.జి.లో రక్తదాన శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రక్తదానంపై ప్రజలు అపోహలను విడనాడాలని వక్తలు పేర్కొన్నారు. తరచూ రక్త దానం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పరిశ్రమల వ్యవస్థాపకుల ఎల్జీ బాలకృష్ణన్ జయంతి సందర్భంగా బుధవారం ఎల్.ఆర్.జి. ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత బాలకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్.ఆర్.జి. పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామ్మూర్తి, కార్యదర్శి బాల సుందరం మాట్లాడుతూ, హిందూపురం ప్రాంతంలో బాలకృష్ణన్ విరివిగా పరిశ్రమలను స్థాపించి ఎన్నో కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. అలాంటి వ్యక్తి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆరోగ్యంగా ఉన్న వారందరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం చేయడం వల్ల అనారోగ్యానికి గురవుతారన్న అపోహలు ఉన్నాయని, అలాంటి వాటిని నమ్మరాదన్నారు. అఖిల భారత ఫ్రీడం ఫైటర్ టిప్పు సుల్తాన్ షహీద్ మానవతా



రక్తదాన సంఘం జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాలను నిలబెట్టవచ్చని చెప్పారు. బాలకృష్ణన్ హిందూపురంలో స్పిన్నింగ్ మిల్లులు, ఇతర సంస్థలు విద్యా సంస్థలు స్థాపించి హిందూపురం అభివృద్ధి కి పాటుపడ్డారని కొనియాడారు. ఇందులో భాగంగా 50 సార్లు రక్తదానం చేసిన పాఠశాల కార్యదర్శి బాల సుందరంను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా 43 మంది రక్తదానం చేయగా రక్త దాతలకు రూ.లక్ష హెల్త్ ఇన్సూరెన్స్ ను రెడ్ క్రాస్ సంస్థ అందజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మేపర్తిలో వేగంగా అభివృద్ధి పనులు -టిడిపి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

## - తెదేపా నాయకులు రాజశేఖర్ రెడ్డి

ప్రజాభూమి,రాప్తాడు:

తెదేపా ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే పరిటాల సునీత, మండల ఇన్చార్జ్ ధర్మవరం మురళి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు బుధవారం మండల పరిధిలోని బొమ్మపర్తి గ్రామంలో 10 లక్షలతో జరుగుతున్న మట్టి రోడ్డు పనులను నాణ్యతతో నిర్మిస్తున్నామని తెదేపా నాయకులు రాజశేఖర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి అన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవతో నియోజకవర్గ అభివృద్ధికి అధికంగా నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు.



బొమ్మపర్తి గ్రామం నుండి గొందిరెడ్డిపల్లికి వెళ్లే దారి మట్టి రోడ్డు 1600 మీటర్లు పది లక్షలతో నిర్మిస్తున్నామని అన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతకు, పరిటాల శ్రీరామ్కు, ధర్మవరపు మురళికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# తెదేపా ఎమ్మెల్యేలను సన్మానించిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యాలప్ప

ప్రజాభూమి, రాప్తాడు:

మాదిగల ఆత్మీయ సమావేశం సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి ,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని తెదేపా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆర్ ముత్యాలప్ప శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ముత్యాలప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితుల అభివృద్ధికై కృషి చేస్తున్నారని తెదేపా పార్టీతోనే దళితులు ఉంటారని రాజకీయంగా ఎంతోమంది దళితులకు అవకాశం కల్పించి చట్టసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూర్చోబెట్టారని అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ కు భారీగా నిధులు బడ్జెట్లో ప్రవేశపెట్టారని అన్నారు అదేవిధంగా దళితుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.



# రైతులతో ముఖాముఖి ప్రోగ్రాంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ అతిథిసింగ్

ప్రజాభూమి, వేంపల్లె

చాగలమర్రి - రాయచోటి నేషనల్ హైవే కి సంబంధించి వేంపల్లి లో ని వైయస్సార్ సభా భవనంలో రైతులతో కలిసి కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ పాల్గొన్నారు. వేంపల్లి లో చాగలమర్రి- రాయచోటి నేషనల్ హైవే కి సంబంధించి జరిగిన సమావేశంలో వేంపల్లి లోని భూములు కోల్పోతున్న రైతులు మరియు ప్లాట్ల యజమానులతో జాయింట్ కలెక్టర్ సమావేశం అయ్యారు. రహదారి కారణంగా భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెసి అతిథి సింగ్ తో పాటు ఆర్డిఓ చిన్నయ్య, వేంపల్లి మండల తహశీల్దార్ హరినాథ్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లోకేష్, టిడిపి నాయకులు మునిరెడ్డి, శేషారెడ్డి, భాస్కర్ రెడ్డి, రైతులు మరియు ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677